సంపుటం 12 సంచిక 187 రిజిస్టర్ నం. H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

16-7-1959 హైదరాబాద్ గురువారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

4 పేజీలు 7 నయాపైసలు

వరదలకు ఆహుతి అైన క్రొత్త దంపతులు

ఇందోర్, జులై 15: గత సోమవారం మాల్వా ప్రాంతంలో వరదలకు ఇక్కడికి 18 మైళ్ళ దూరంలోగల సాన్వర్ వద్ద నవ వధూవరులు బలి అయినారు. వరుడు వధువును తన ఇంటికి తీసుకొని వెళ్ళుచుండగా ఈ దుస్సంఘటన జరిగింది. కొంత భాగం వరదనీటిలో మునిగిన బ్రిడ్జిపైనుండి ఎద్దుల బండిలో వెళ్లుతుండగా ప్రవాహవేగానికి బండి కొట్టుకొని పోయి తలక్రిందులాయినది. బండిలోని వారంతా నీటువడినా వాళ్ళు సురక్షితంగా ఒడ్డును ఈదుకొని రాగలిగారు. వధువు ప్రవాహంలో కొట్టుకొని పోతుండగా వరుడు కాపాడపోయి ఉభయులు నీట పాలయినారు.

భారత సాంఘిక సేవాసంఘ సమావేశాలు

హైదరాబాద్, జులై 15

భారత సాంఘిక సేవాసంఘ జాతీయ సమావేశాలు డిసెంబరు 27 నుండి 31 వరకు మరియు పట్టణ సమాజ అభివృద్ధినిగూర్చి ఒక విద్వత్ గోష్ఠి డిసెంబరు 24నుండి 27వరకు హైదరాబాదులో జరుగగలవు. ఈ సమావేశాలకు దాదాపు నాలుగు వందలమంది ప్రతినిధులు ప్రేక్షకులు హాజరు కాగలరని భావించ బడుచున్నది. ఈ సమావేశాలకు తగిన ఏర్పాట్లు చేయుటకు సాంఘిక సేవాసంఘ రాష్ట్రశాఖ 12 ఉప సంఘాల ఏర్పరచినది.

కేరళ గవర్నర్‌కు ప్రతిపక్షాల నాయకుల అభ్యర్థన

ప్రజలను అరక్షణీయ స్థితినుండి కాపాడుమని

త్రివేంద్రము, జులై 15

కేరళలోని ప్రతిపక్షాల ప్రతినిధులు మరియు విమోచన సమర సమితి నాయకుడు మన్నాత్ పద్మనాభన్ కేరళ గవర్నర్ కు అందచేసిన మెమొరాండంలో కమ్యూనిస్టు మంత్రి వర్గాన్ని తత్ క్షణమే రద్దుచేసి తిరిగి ఎన్నికల జరిపించాలని కోరబడినది.

కేరళ ప్రభుత్వం అధిక సంఖ్యాక ఓటర్ల అభిమతానికి అనుగుణంగా వ్యవహరించడంలేదని అది వారికి ప్రాతినిధ్యాన్ని వహించడం లేదని ఈ మెమొరాండంలో సూచింపబడినది- దీనిలో ఇంకా ఈవిధంగా తెలుపబడినది.

మంత్రివర్గం లేక శాసనసభ ప్రజాసమ్మతాన్ని కోల్పోయినచో వానిని రద్దుచేయుటకు మీకు తగు అధికారం కలదు- రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మీరు ఆ అధికారాన్ని ఉపయోగించాలనిమేము కోరుతున్నాం-

కేరళ రాష్ట్రంలో ఆందోళన సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పులపై విచారణను జరిపించవలసినదిగా కోరుతున్నాం-ప్రభుత్వానికి శాసన సభలో మాత్రమే కాక ఓటర్లలోను అధిక సంఖ్యాకులలం ఉండటం అవసరం- అధికసంఖ్యా ఓటర్ల సపోర్టులేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే హక్కు లేదు-

కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రజలపేర నిష్పాక్షిక ప్రవర్తనను న్యాయాన్ని మంటకల్పినది, పార్టీ స్వీయ ప్రయోజనాలకై కమ్యూనిస్టురాజ్యాన్ని ప్రస్తుత మంత్రివర్గం స్థాపించ ప్రయత్నిస్తున్నది- కమ్యూనిస్టుల ప్రయోజనాల కొరకే ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తున్నది-మిగతాప్రజలు అరక్షణీయ స్థితిలో ఉన్నారు- ఇందువల్ల ప్రజలకై తికస్థాయి పతన మవుతున్నది- శాంతిభద్రతలు శూన్యమైనవి-

విదేశాలనుండి 130 సాంకేతిక నిపుణులు

దుర్గాపూర్ ఉక్కుకర్మాగారానికయి ఎంపిక

కొత్త ఢిల్లీ, జులై 16

దుర్గాపూర్ ఉక్కుకర్మాగారానికై 130 మంది విదేశ సాంకేతిక నిపుణుల ఎంపిక చేయుటకై కేంద్ర ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి హిందుస్తాన్ స్టీల్ లిమిటెడ్ డైరెక్టర్ అగు శ్రీ ఎస్. సి దేబ్ నిన్న ప్రయాణ మైనారు.

మధ్యప్రదేశ్ మంత్రుల పర్యటన

ప్రజలతో సంబంధాన్ని పెంచుకొనుటకు మూడు నెలలపాటు

రాయ్‌పూర్, జులై 15

వచ్చే అక్టోబర్ నుండి మూడు నెలల పాటు మధ్యప్రదేశ్ మంత్రులు ఉపమంత్రులు ప్రజలతోకలసి వారి అవసరాల గ్రహించేందుకై పర్యటించనున్నారు. ప్రతి సంవత్సరం ఇట్టిపర్యటనల ఏర్పాటుచేయాలని మధ్యప్రదేశ్ మంత్రిమండలి నిర్ణయించినది. అయితే ఇవి శాసనసభ బడ్జెటు సమావేశానంతరంప్రారంభింప జడగలవు.

10 మిలియను డాలర్ల మేరకు ప్రపంచ బ్యాంకు ఋణం

భారత క్రెడిట్ అండ్ ఇన్‌వెస్టుమెంట్ కార్పొరేషన్‌కు

బొంబాయి, జులై 15

ప్రపంచ బ్యాంకు నేడు భారత పరపతి మరియు పెట్టుబడి కార్పొరేషన్‌కు 10 మిలియన్ డాలర్ల ఋణాన్ని ప్రకటించినది ఈ మొత్తం కాక భారత ప్రభుత్వం ఈ కార్పొరేషన్‌కు రు. 10 కోట్ల ఋణాన్ని ఇవ్వగలదు. ఈ మొత్తం అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకంపై మన దేశంలో సమకూరే డబ్బు నుండి ఇవ్వబడగలదు. ఈ కార్పొరేషన్ చైర్‌మెన్ జి ఎల్. మెహతా ఈ రెండుఋణాలు లభించనున్నటుల తెలిపారు.

పశ్చిమ పాకిస్తానులో వరదల భీభత్సం

160 మంది మృతి, వేలఇండ్లు ధ్వంసం

కరాచి, జులై 15

పశ్చిమ పాకిస్తాన్‌లో ఇటీవల వరదలవల్ల కనీసం 160 మంది మరణించి ఉంటారని అధికార వర్గాల అంచనా. వరదల నీరు తగ్గుకున్నా సింధునది నీటిమట్టం తగ్గడాన్ని సూచించడం లేదని కోటిసుక్కూర్ల వద్ద నీరు పెరిగినదని తెలుపబడుచున్నది. వరదలవల్ల 15 వేల ఇండ్లకు నష్టం కల్గినది. వేలకొలది పశువులు చనిపోయాయి. 50 వేల టన్నుల ఆహార ధాన్యం నష్టమయినది. నేడు పది అడుగుల లోతుగల వరద నీటిలో నల్గురు బాలురు మునిగిచనిపోయారు.

పి. ఎస్- పి. నుండి ఎస్. డి. పి. కి

300 మంది సభ్యులచేరిక

హైదరాబాదు, జులై 16

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజల సమీకరించడానికి, ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న కమ్యూనిస్టుప్రాబల్యాన్ని నిరోధించుటకు ప్రజా సోషలిస్టు పార్టీ యొక్క నగర యూనిట్ సభ్యులు మూడువందలమంది సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీలో చేరడానికి నిర్ణయించుకొన్నారు.

పి.ఎస్.పి. ముషీరాబాద్ వార్డు యూనిటు క్రియాశీల సభ్యుల సమావేశం ఈనెల 10 వ తేదీన జరిగినప్పుడు ఇట్టి నిర్ణయం తీసుకొనబడినది. పి. ఎస్. పి హైద్రాబాద్ నగర ప్రాంతి పయుక్త కార్యదర్శి వెంకటరంగము నాయుడు కన్వీనర్ గా ఈప్రాంతంలో సోషలిస్టు డెమాక్రాటిక్ పార్టీని అర్గనైజ్ చేయుటకు ఒక అడ్‌హాక్ కమిటి ఏర్పరచబడినది. నగరంలో చౌకధాన్యపుదుకాణాల ప్రభుత్వం ఏర్పరచనిది శాంతియుత ఆందోళన ప్రారంభించాలని గూడా నిర్ణయించబడినది.

బొంబాయి- మద్రాసు మధ్య జనతా ఎక్స్‌ప్రెస్

అక్టోబర్ 1 నుండి వారానికి రెండుసార్లు నడప నిర్ణయం

బొంబాయి, జులై 15

బొంబాయి- మద్రాసుల మధ్య వారానికి రెండుసార్లు జనతా ఎక్స్‌ప్రెస్ రైళ్లు యీసంవత్సరం అక్టోబర్ 1 నుండే ప్రారంభ మవుతాయని రైల్వేలఉపమంత్రి శ్రీపాసవ జీఖాన్ నేడిక్కడ ప్రకటించారు- టికెట్ లేని ప్రయాణాల్ని నిరోధించడానికి ప్రజలు సహకరించాలని కూడ ఆయన నన్నారు.

సోషలిస్టు నాయకుడు డా" రామమనోహర్ లో హియా నేటి సాయంత్రం 6 గంటలకు సుల్తాన్ బజార్ క్లాక్‌టవర్ వద్దగల వై. ఎం. ఐ. ఎస్. హాలులో "ప్రస్తుత కేరళ పరిస్థితి"పై ప్రసంగిస్తారు.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, జులై 16	
ప్రారంభం	32 14
ముగింపు	32-18

పథకాల సంఖ్యకన్న వాటి నిర్వహణలో సామర్థ్యం ముఖ్యం

..సాంఘిక సంక్షేమ కార్యక్రమ పరిశీలక బృందం నివేదిక అంశాలు

న్యూఢిల్లీ, జులై 15

భారతప్రభుత్వ ప్రణాళికా సమితి తాలూకు ప్రణాళికావధకాల సంఘం నియమించిన సాంఘిక సంక్షేమ కార్యక్రమ పరిశీలక బృందం నాయకులు శ్రీమతి రేణుకారే,[ఎం పి] హోంమంత్రి, శ్రీ గోవింద వల్లభ్ పంత్‌కు తమ నివేదికను గతవారంలో సమర్పించింది.

ఈ నివేదిక పాఠాన్ని పత్రికలకు విడుదల చేశారు. సాంఘిక సంక్షేమ కార్యక్రమాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి దీనిలో సమగ్రమైన సిఫార్సులున్నాయి.

పార్లమెంటు సభ్యురాలు, శ్రీమతి రేణుకారే నాయకత్వం క్రింద యీ బృందాన్ని 1958 మే 1వ తేదీన నియమించారు. అందులో సభ్యులు వీరు: ప్రొఫెసర్ ఎం. ఎస్. గోరే, శ్రీ హెచ్.జి. హెడా [ఎం పి] కాకూర్ పూల్ సింగ్, శ్రీ ఆర్.ఎల్.జాంగ్‌టి [ఎం.పి], శ్రీమతి పరోజినీ వరదప్పన్, శ్రీ కె.ఎస్.లాల్ [ఎ.సి.ఎస్.]

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళికల క్రింద అమలు జరిగే సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించడం యీ బృందం కర్తవ్యం. వీరు దేశంలో అన్నిరాష్ట్రాలలోనూ పర్యటించి, ముఖ్యమంత్రులతోనూ, సాంఘిక సంక్షేమ శాఖామంత్రులతోనూ, స్వచ్ఛంద సంక్షేమ సంస్థల ప్రతినిధులతోనూ, రాష్ట్రాల సాంఘిక సంక్షేమ సలహా సంఘాల సభ్యులతోనూ, అధికార, అనధికార ప్రముఖులతోనూ మొత్తం 155 సమావేశాలు జరిపారు. వీరు మొత్తం 111 సంక్షేమ విస్తరణ ప్రాజెక్టులనూ, 280 స్వచ్ఛంద సాంఘిక సంక్షేమ సంస్థలనూ, వెనుకబడిన తరగతుల సంక్షేమ వ్యవహారాలు చూస్తున్న 127 సంస్థలనూ సందర్శించారు.

కుటుంబాన్ని ఒక ప్రాతిపదికయూనిటుగా తీసుకోవాలనీ, సంక్షేమ కార్యక్రమాలను ఆ యూనిటు ఆధారంగానే అమలు జరుపాలనీ, కుటుంబ సంక్షేమం చాలా ముఖ్యమైనదనీ వారు తమనివేదికలో పేర్కొన్నారు.

వెనుకబడిన తరగతుల వారినీ, యితర నిరుపేద వర్గాలనూ సమాజంలో మిగతా వారి స్థాయికి వచ్చేటట్టుగా సమన్యాయపరచడం అవసరమని కూడా వారు సూచించారు. "వెనుకబడిన వారు" అన్న పదానికి వాస్తవికమైన నిర్వచనం లేనందున "ఇతర వెనుకబడిన తరగతులు"అన్నవర్గాన్ని రద్దుచేసి దీనిస్థానే ఆర్థిక ప్రాతిపదికపై సహాయాన్నిచ్చే పద్ధతిని రూపొందించాలనీ, ఈ కొత్త ఏర్పాటు సాంఘిక భద్రతకు దోహదం చేసేదిగా ఉండాలనీ, ఎక్కువ అవసరంగా వున్నవారికే సహాయం ముట్టేటట్లుగా ఒక క్రమానుగత పద్ధతిని ప్రవేశపెట్టాలనీ సిఫార్సు చేశారు.

బాలలు, ముఖ్యంగా వెనుకబాటుతనం వర్గాల బాలల సంక్షేమ కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్య మివ్వాలనీ, అన్ని రాష్ట్రాలలోనూ బాల సంక్షేమ శాసనాలు చేయాలనీ, భారత దేశంలో వెలువడుతున్న బాలసాహిత్యాన్ని అందరూ కొనుక్కోగలిగేటట్లు తక్కువ ధరలకు అమ్మించాలనీ బాల సంక్షేమ జాతీయ సంస్థనొకదానిని యేర్పాటు చేయాలని కూడా వీరు సిఫార్సు చేశారు.

సంఘ సేవను విశ్వవిద్యాలయాలలో పట్టభద్రుల పార్శ్వ ప్రణాళికలో చేర్చాలనీ, అందులో ఉత్తీర్ణులైనవారికి డిగ్రీలివ్వాలనీ సూచించారు. విద్యార్థులు కాని యువకులను సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను ఏర్పాటు

[4 వ పేజీ చూడుడు]

హిందూపురం మోటార్ సర్వీసు

పనివారిని అక్రమంగా తొలగిస్తున్నట్లు ఆరోపణ

హైదరాబాద్, జులై 15

హిందూపురం (అనంతపురంజిల్లా) సి-పి-సి- ట్రాన్సుపోర్టు కార్మికుల సంఘం ఆంధ్రప్రదేశ్ కార్మికకమిషనర్‌కు ఒక మెమొరాండంను సమర్పిస్తూ సి-పి-సి- మోటార్ సర్వీసు మేనేజిమెంటు అర్థంలేని కారణాలు చెప్పి పనివారిని తొలగిస్తున్నదని పేర్కొన్నది-

చేతనాల చెల్లింపు, సర్వీసునుబట్టి ఇంక్రిమెంట్లు, పనిగంటలు, లోనసు మున్నగు విషయాలపై కార్మికులకు, మేనేజిమెంటుకు మధ్యచిరకాలవివాదం ఉన్నది.

అనంతపురం లేబర్ ఆఫీసర్ రెండు మూ సాంక్రితం రాజీచర్చలు జరిపారు ఈ వివాదాన్నిపరిష్కరించడానికి సత్వరచర్యల్ని గైకొనవలసిందిగా సంఘకార్యదర్శి లేబర్ ఆఫీసర్‌ను కోరారు.

ప్రణాళికలు కల్పించిన నీటిపారుదల సౌకర్యాలు

ఎనుబదిశాతం వినియోగించుకొనబడినటుల వెల్లడి

హైదరాబాదు, జులై 15

మొదటి రెండవ పంచవర్ష ప్రణాళికలద్వారా కల్పించబడిన సేద్యపు నీటిసౌకర్యాలు 80 శాతం ఉపయోగించుకొనబడినవని రాష్ట్ర ప్రభుత్వాలు అందచేసిన వివరాలవల్ల స్పష్టమౌతున్నది.

వివిధ ఇరిగేషన్ కాలువలద్వారా కల్పించబడిన సేద్యపు నీటిసౌకర్యాలు దానివల్ల సాగుఅయ్యే భూమి వివరాలు ఈ సందర్భంగా పరిగణనలోనికి తీసుకొనబడినవి. టైర్డు ఛీఫ్ ఇంజనీర్లు టిల్దార్ హుసేన్ డి.వి రావుగారలు భారత ప్రభుత్వానికి అందచేసిన ఒక రిపోర్టులో ఈఅంశం వెల్లడింపబడినది- వీరిని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రాంగం ప్రత్యేకంగా ఈ పనికై నియోగించినది.

ఇక్కడ గత రెండురోజులుగా జర్గుతున్న ఇరిగేషన్ పవర్ సెమినార్‌కు కేంద్ర జల విద్యుచ్ఛక్తి కమిషన్ ఈ రిపోర్టును అందచేసినది.

గమనిక

తొలి ఏకాదశి సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు: కావున రేపటి ప్రతిక వెలువడదని పాఠకులు గమనింప ప్రార్థన.

ఇట్లు
గో. ప. మే.

కేరళ ప్రభుత్వ వ్యతిరేక ఆందోళన

ప్రజాస్వామ్య అభివృద్ధికి హానికరమని 70మంది అడ్వొకేట్ల సంయుక్త ప్రకటన

హైదరాబాద్, జులై 15

చట్టబద్ధంగా కేరళలో ఏర్పడిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ప్రారంభించిన అక్రమ చర్యలు మరియు ఆందోళనను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వొకేట్లు దాదాపు 70మంది ఒక ప్రకటననుచేశారు.

కేరళలో ప్రతిపక్షాలు ప్రారంభించిన ప్రత్యక్ష చర్య మన రాజ్యాంగపు మూల సూత్రాలకే భిన్నంగా ఉన్నదని కమ్యూనిస్టు మంత్రివర్గ విధానంతో ఏకీభవించినా ఏకీభవించకపోయినా ప్రభుత్వాన్ని మార్చుటకు అనుసరించబడే పద్ధతులు సక్రమంగా లేవని కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నిర్ణయంగూడా ప్రజాస్వామ్య అభివృద్ధికి హానికరంగా ఉన్నదని ఈప్రకటనలో పేర్కొనబడినది.

దీనికై సంతకం చేసినవారిలో ఎం. ఆతావుల్ రహమాన్ ఎస్- వెంకటస్వామి, అలీగఢ్ సేన్, అహ్మద్ మెహదీ, డి- ఎమ్- దేశ్‌ముఖ్, ఎమ్. రషీద్ అలి, సూర్యనారాయణరెడ్డి, ఎమ్- ఆర్- సన్సేనా, జగజీవన్ ప్రసాద్ హమీద్ అలి, ఒ- వి- సారథి, ఎమ్- పాచ్- జేగ్, జి- ఆర్- సుబ్బారావు వి- వెంకటరామయ్య, జి- జో పి మున్నగువారు కలరు.

కొండఅంచుల కూలి 27 మంది

ఫుట్‌బాల్ ఆటగాండ్ర మృతి

కాలింపాంగ్ ప్రాంతంలో అధికవర్షాలకు మొత్తం 30 మంది వరకూ ప్రాణనష్టం

కాలింపాంగ్, జులై 15

గత శనివారంనాడు యిక్కడికి సమీపానగల శారఖోలా ఆనుచోట ఆటఆడి తిరిగి వస్తున్న తొమ్మిదిమంది ఫుట్‌బాల్ ఆటగాండ్రమీద కొండ అంచులు విరిగి పడిన ప్రమాదములో వారంతా సజీవంగా భూస్థాపితమైన వార్త అధికారికంగా అందింది.

అదేరాత్రి మరో ముగ్గురు కూడా ఇలా కొండఅంచులు కూలిపడగా చనిపోయారు. మొత్తం ఒక కొండలోని భాగమంతా కూలిపడినందున ఆసమీప గ్రామంలో విపరీత నష్టం సంభవించినది. అడవులలోఉన్న ఈ శారఖోలా గ్రామంలో యిటీవలి తీవ్ర ఎర్రాలు కూడా ఎంతో నష్టానికి కారణమయినాయి. కొండలమీదనుండి దూకుడుగా ప్రవహిస్తూ వచ్చిన వాననీటిలో తమకుటీరాలు కొట్టుకొనిపోగా మరో ముగ్గురు చనిపోయారు.

కాలింపాంగ్ సబ్ డివిజన్ లోని ఎన్నో ప్రాంతాలు కేంద్రంతో యెట్టి సంబంధం లేకుండా విడిపోయాయి. ఈప్రాంతాల్లో ప్రాణనష్టాలు కూడా ఎక్కువగానే ఉంటాయని అనుమానిస్తున్నారు.

గతవారంలో తీవ్రవర్షాలు, కొండ అంచులు కూలిపోవడాల వలన కనీసం 27 మంది అయినా చనిపోయి ఉంటారని అధికారుల అంచనా. మరో ఐదుగురు కనుపించడంలేదు- కాలింపాంగ్- అల్గారా రోడ్డులో కొంతభాగంచాలా మట్టుకు కొట్టుకు పోయింది. కాలింపాంగ్- గాంగ్‌టక్ రోడ్డు అనేక ప్రదేశాలలో గండిపడింది. ఎన్నో వంతెనలు కూడా కూలిపోయాయి.

ఈప్రాంతంలో 80 గృహాలు, 500 పశువులు వర్షాలవలన నష్టమైనట్లుఅధికారులు చెబుతున్నారు-

డిప్యూటీ కమిషనర్ ఇక్కడి సహాయతా దృష్టికై మూడు వేల రూపాయల గ్రాంటు మంజూరు చేశారు. ఎ-ఐ-సి-సి- సభ్యుడు శ్రీ బిజేశ్ సేన్ ఇక్కడి పరిస్థితిని పరిశీలించడానికై వచ్చారు.

భుజ్‌లో కుంభవృష్టి

రాజ్‌కోట్, జులై 15

కచ్ జిల్లా భుజ్‌లో కురిసిన అధిక వర్షాలవల్ల భుజ్‌తో మిగతా దేశానికి టెలిఫోన్ టెలిగ్రాఫ్ సంబంధాలు లేకుండా అయినవి.

పిడుగుపాటుకు ఇరువురిమృతి

రాజకోట, జులై 15

జూనాగర్ జిల్లాలాల్ పాల్ మహాల్ ప్రాంతానికి చెందిన భాగ్రా అను గ్రామంలో పొలంలో పనిచేసుకుంటున్న ఇద్దరురైతులు ఆదివారంనాడు పిడుగుపాటుకు మరణించారు.

కేరళ మంత్రివర్గంలో విభేదాలు ఏమీలేవు

స్వతంత్రుడైన న్యాయమంత్రి శ్రీ వి- ఆర్- కృష్ణయ్యర్ వివరణ

హైదరాబాద్, జులై 15

కేరళ న్యాయశాఖ మంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ నేటి ఉదయం యిక్కడ విలేఖరులగోష్ఠిలో ముచ్చటిస్తూ కేరళలోని కమ్యూనిస్టు మంత్రులతో స్వతంత్ర మంత్రులిరువురూ అన్ని విషయాలలో ఏకీభవిస్తున్నారనీ, తమలో విభేదాలు లేవనీ అన్నారు.

"మిమ్మల్ని కమ్యూనిస్టు మంత్రివర్గంనుండి విడదీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవా?" అని ప్రశ్నించగా ఆందోళన ప్రారంభమైన తరువాత అలాంటి ప్రయత్నాలేమీ జరగడంలేదన్నారు.

రాష్ట్రంలో ఆందోళనను అణచివేయడానికి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని అమలు జరిపే విషయమై ప్రశ్నించగా యింకనవరకూ సామాన్యులు చట్టాలద్వారానే పరిష్కరిస్తున్నామన్నారు. అయితే ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంతోసహా యింకా కఠినమైన చర్యల్ని తీసుకొనే ఆలోచన లేకపోలేదు. అయితే చివరి చర్యగానే అవి ప్రయోగించబడుతాయి ఇంతవరకూ ఒక చెలిచ్చేరిలోనే 144 వ సెక్షన్ విధించబడింది. త్రివేంద్రంలోనే టార్చిలైట్ల ఊరేగింపులు నిషేధించబడినవి. పరిణామాల దృష్ట్యా యీ అంశాన్ని పునఃపరిశీలించాలి.

పన్నులు ఎగవేసే ఉద్యమాన్ని ప్రారంభించే అవకాశం ఉందా అని ప్రశ్నించగా ఒక ప్రాంతంలో అలా చేస్తే దేశంలోని మిగతా ప్రాంతాలలో ఎందుకు చేయరని అన్నారు.

ఇరిగేషన్, పవర్ గోష్ఠికి హాజరవడానికి యిక్కడికి వచ్చిన శ్రీ కృష్ణయ్యర్ మార్గంలో నాగార్జున సాగర్ ప్రాజక్టుచూసి నేడు మద్రాసుకు వెడుతారు.

13 వ సారిగా దక్షిణాఫ్రికా భారతీయుల సమస్య పరిశీలన

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శికి ఇండియా. పాకిస్థాన్‌ల అభ్యర్థన

న్యూయార్క్, జులై 15

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అజెండాలో దక్షిణాఫ్రికా భారతీయుల పట్ల అక్కడి ప్రభుత్వం అమలపరిస్తున్న విధానాన్ని కూడా చేర్చాలని భారతప్రభుత్వ ప్రధాన ప్రతినిధి శ్రీ సి-యస్- ఝా సమితి కార్యదర్శి ప్రధానికి ఒక లేఖతోపాటు మెమొరాండం అందజేస్తూ కోరారు-

దక్షిణాఫ్రికా భారతీయులసమస్య గత సంవత్సరం 12 వ సారిగా పరిశీలనకు వచ్చి ఉంది!

ఇండియా. పాకిస్థాన్ ప్రభుత్వాలు పంపిన లేఖలకు దక్షిణాఫ్రికా ప్రభుత్వము అసలు జవాబులే పంపలేదట-

దక్షిణాఫ్రికా భారతీయుల పట్ల అనుసరింపబడుతున్న విధానాన్ని గూర్చి అజెండాలో చేర్చాలని కార్యదర్శి ప్రధానికి ఒకలేఖద్వారా పాకిస్థాన్ డిప్యూటీ ప్రతినిధి ఆగాహా కూడా అభ్యర్థించాడని తెలిసింది.

ప్రపంచవిజ్ఞాన శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు

మాస్కో, జులై 15

సోవియట్ దేశంలో ప్రపంచవిజ్ఞాన శాస్త్రవేత్తల జీవిత చరిత్రల సంపుటి ఒకటి ప్రకటించబడింది. ఈగ్రంథంలో 2,200 మంది విజ్ఞాన శాస్త్రవేత్తలను గురించీ, వారుకనిపెట్టిన విషయాలను గురించీ వ్రాయబడింది. మార్స్‌వెల్, మెండెలీవ్, మిచురిన్, న్యూటన్, వావ్‌లోవ్, పావ్‌లవ్, రూథర్ ఫోర్డు, రోంటజన్, క్యూరీ, సెచ్‌నోవ్, తిమిర్యజేవ్, ఫారడే, ఫెర్న్‌మెన్, ఫ్రాంక్లిన్, చెబ్యిషేవ్, ఇయన్‌స్టిన్ మొదలయిన వారి జీవితాలు అలాంటివాటిలో కొన్ని.

ఉజ్బెకిస్థాన్‌లో "మృచ్ఛకటిక" నాటక ప్రదర్శన

తాష్కెంట్, జులై 15: శూద్రకుని "మృచ్ఛకటిక" నాటకం ఆధారంగా తయారు చేయబడిన "తెల్లకలువ" అనే సంగీత నాటకం నేడు ఉజ్బెకిస్థాన్‌లో ప్రదర్శింపబడింది. మాస్కో పుష్కిన్ నాటక సమాజమువారు చాలా సంవత్సరాలుగా ప్రదర్శిస్తూ ఉన్న యీనాటకాన్ని విక్టర్ విస్నోవ్, యురిఒస్నోవ్ వ్రాశారు ఆ నాటకాన్ని ఆధారంగా చేసుకొని తాష్కెంట్ ముక్‌మి నాటకసమాజం వారు ఈసంగీత నాటకాన్ని తయారు చేసి ప్రదర్శిస్తున్నారు.

నాటకాన్ని చూచిన ప్రేక్షకులు దానిని గొప్పగా పొగిడారు. [టాస్].

కేరళ ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలి

కమ్యూనిస్టేతర శాసన సభ్యులు, తదితరుల అభ్యర్థన

త్రివేండ్రమ్, జులై 15

కేరళ శాసనసభ మరియు ఈ రాష్ట్రంలోని స్థానిక సంస్థల కమ్యూనిస్టేతర సభ్యులు సమావేశమై కమ్యూనిస్టు ప్రభుత్వం వెంటనే రాజీనామా ఇవ్వాలని రాష్ట్ర శాసనసభకు కొత్తగా జనరల్ ఎన్నికలు జరిపించాలని కోరారు.

దీనికి ఈ రాష్ట్రంనుండి ఎన్నికయిన కమ్యూనిస్టేతర పార్లమెంటు సభ్యులు కూడా హాజరయినారు.

తిరిగి ఎన్నికలకు పార్టీ వ్యతిరేకం

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ కౌన్సిల్ వైఖరిపై రామమూర్తి వివరణ

త్రివేండ్రం, జులై 15

ప్రస్తుతం యిక్కడ సమావేశమౌతున్న భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కౌన్సిల్ కేరళలో మళ్ళీ ఎన్నికలు జరగడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ వి. రామమూర్తి విలేఖరులకు చెప్పారు.

జులై 18 నుండి పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశమౌతున్నది. నేటి సమావేశానంతరం శ్రీ రామమూర్తి విలేఖరులతో ముచ్చటిస్తూ కేరళ పరిస్థితిపై ప్రకటన రూపంలో ఒక తీర్మానాన్నిరూపొందించి పార్టీ ముందు పెట్టడం జరుగుతుందని అన్నారు. ఆ తీర్మానం కేరళ పరిస్థితిపై కమ్యూనిస్టుపార్టీ వైఖరిని స్పష్టం చేస్తుందని అన్నారు.

కేరళలో తిరిగి ఎన్నికలు జరగాలా లేదా అనేవిషయంగాక కేరళలో మైనారిటీలో ఉండి కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెసు పార్టీ కేరళ ప్రభుత్వంపట్ల ఎట్టిచర్యనైనా తీసుకోవడం వాంఛనీయమా అనే అంశమే తీర్మానంలో ముఖ్యాంశంగా ఉంటుందన్నారు.

గత నెలలో త్రివేంద్రంలో జరిగిన పార్టీ కేంద్ర కార్యవర్గం తిరిగి ఎన్నికలు జరగరాదనే అభిప్రాయాన్ని ప్రకటించడం సముచితంగా ఉందన్నారు- ఈ సాయంత్రంలోగానే జాతీయ కౌన్సిల్ కేరళ పరిస్థితి పరిశీలనను ముగిస్తుందన్నారు.

శ్రీమతి జ్ఞానకుమారి హెడా నేటి సాయంత్ర 5-15 గంటలకు సుల్తాన్ బజార్‌లోని తన యింట సాంఘిక సంక్షేమ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

సహకార సంఘాల పరపతికిఆహారోత్పత్తికి లంకె

రాష్ట్ర అధికారులతో కేంద్ర మంత్రుల చర్చలు

హైదరాబాద్, జులై 15

ఆంధ్రప్రదేశ్ మంత్రులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ శాఖల కార్యదర్శులు సహకార బ్యాంకుల అధ్యక్షులతో నిన్నా నేడు కేంద్ర సమాజాభివృద్ధి సహకార శాఖల మంత్రి ఎస్- కె. డే. సమాజాభివృద్ధి ఉపమంత్రి బి.ఎస్ మూర్తి చర్చలు జరిపారు-

సహకార రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై వీరు చర్చలు జరిపారు. ఆహార ఉత్పత్తితో సహకార సంఘాలు ఇచ్చే పరపతిని జోడించే విషయం ప్రస్తావనకు వచ్చినది- నేటి ఉదయం ఈఇద్దరు కేంద్ర మంత్రులు రాష్ట్ర స్థానిక స్వపరిపాలనా మంత్రి డి. సంజీవయ్య, వ్యవసాయ మంత్రి వి- తిమ్మారెడ్డి గారలతో మాట్లాడారు-

చిత్తూరు జిల్లాలో అగ్నిప్రమాదాలు

చిత్తూరు, జులై 15

చిత్తూరుకు 7 మైళ్ళ దూరంలోగల కమతవండ్లపూరు గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి జులై 18 వ తేదీన 18 గుడిసెలు పూర్తిగా కాలిపోయినవి. రు. 1,000 విలువైన ఆస్తి నష్టమైనది

నలగంపల్లిలోని మల్లేశ్వరంవద్ద కూడ 82 గుడిసెలు అదేరోజున అగ్నిప్రమాదంలో కాలిపోయినవి. రు. 99,000 విలువైన ఆస్తి, తిండిగింజలు కాలిపోయినవి.

[4 వ పేజీ చూడుడు]

ఈయేడాది చివరకు ముగాంతో ప్రణాళిక అంచనా స్వరూపం

తయారుకాగలదని ప్లానింగు కమిషన్ సలహాదారు శ్రీరామ్మూర్తి నివేదిక

భోపాల్, జూలై 15

ప్లానింగ్ కమిషన్ సలహాదారు శ్రీ ఎస్. వి. రామ్మూర్తి తృతీయ పంచవర్ష ప్రణాళిక అంచనా స్వరూపం యీ యేడాది డిసెంబరునాటికి తయారు కాగలదని తెలియజేశారు.

ఈ ప్రణాళిక అంచనా స్వరూపం ప్రస్తుతం రాష్ట్రాలనుండి వస్తున్న లెక్కలను ఆధారం చేసుకొని తయారు చేయబడుతుందని శ్రీరామ్మూర్తి విలేఖరులకుచెప్పారు.

అయితే మూడో ప్రణాళికకై ఎంత ఖర్చుపెట్టాలో ఇంకా తేలలేదనీ ఈ మధ్య ఉదకమండలంలో ఆర్థిక నిపుణులు సమావేశమై 10 వేల కోట్లు ఉండాలని తాత్కాలికంగా అభిప్రాయం వెల్లడించారనీ ఆయన తెలిపారు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఉక్కు కర్మాగారం, అల్యూమినం ప్లాంటు, ఫెర్రోమాంగనీసు ప్లాంటు, ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీలను మూడో ప్రణాళికలో చేర్చాలిందిగా మధ్యప్రదేశ్ ప్రభుత్వం కోరిందట. ఆ వ్యవహారం చర్చించడానికి ఆయన భోపాల్ నిన్న వచ్చారు.

ఆంధ్ర, ఒరిస్సా లవలె ఆహార ధాన్యాల్లో మిగులు రాష్ట్రమయిన మధ్యప్రదేశ్ ఆహారోత్పత్తిని రెట్టింపు చేయవచ్చునని శ్రీరామ్మూర్తి భావించారు.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందమును యోగ్యతను సంపాదించుటకు ప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టరుగారు తమ 40 సంవత్సరాల దివ్యామృతవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్చునుత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశము వల్ల లాభం పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్
వాంపల్లిచమన్ పబ్లిక్ గార్డెన్ రోడ్
హైదరాబాద్.

రేపు సా॥ 3-30 గం॥ నుండి బ్రహ్మాండమైన విడుదల

ఈ సంవత్సరపు అత్యుత్తమ ఆకర్షణీయ చిత్రము.

ప్రతిపాట మిమ్ముల ఆనందపరచును,

రవికళా చిత్రా వారి

రాణి రూప్‌మతి



కా॥ నిరూపరాయ్, భారత్‌భూషణ్, నళిని, అమర్‌నాథ్, బి. ఎమ్. వ్యాస్ ఉల్లాస్.

సంగీతం శ్రీ పద్మకత్వం:
ఎస్. ఎస్. త్రిపాఠి.
లిరిక్స్: భారత్ వ్యాస్.

ఒకే పర్యాయము:

అశోక్ మనోహర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
షీష్ మహల్
అమీర్‌పేట్.

ప్రతిరోజు ఉ॥ 10 నుంచి 12 గం॥ వరకు హెచ్చుకరణములకు అడ్వాన్సు బుకింగ్

శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల
(Trupix)

[illegible] 4-31

[illegible] 17 [illegible] 11-3 వరకు [illegible] 15-4-1959 [illegible]

[illegible] 11-3 వరకు (శ్రీ [illegible] 26-4-1881) [illegible] 7 [illegible]

లండన్ ప్రాముఖ్యం

"లండను వంటి గొప్ప పట్టణము ప్రపంచమున మరియొకటి ఎక్కడను లేదు. ప్రపంచమందలి స్వాతంత్ర్య ప్రియులందరికిని అచ్చట ఆశ్రయము లభించినది. మార్క్సుకి అచ్చట శరణు లభించినది. గాంధీజీకిఅచ్చటనే ఉత్తమ ప్రేరణ లభ్యమైనది. ఇట్లే స్వాతంత్ర్య చరిత్రలో ఆ పట్టణమున కెంత యో ప్రాముఖ్యమున్నది."

—వినోబా.

గోలకొండ పత్రిక

పోస్టు నెం. 3281

1959 జూలై 16

గురువారము

సిలోన్‌లో భారతీయులు

ఈవారము బొంబాయి నగరమున మాట్లాడుచు, భారత ప్రభుత్వ విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రిణి శ్రీమతిలక్ష్మీమీనన్ సిలోన్‌లో భారతీయుల పౌరసత్వ సమస్యనుగూర్చి ప్రస్తావించినారు, ఈ మధ్యనే రాష్ట్రపతి రాజేంద్రబాబు సిలోన్‌కు వెళ్ళి వచ్చినారు. రాష్ట్రపతి వెంబడి శ్రీమతిలక్ష్మీమీనన్ గూడ వెళ్ళి వచ్చినారు. రాష్ట్రపతి సింహళ పర్యటన సందర్భమున స్వయముగా సిలోన్ ప్రధాని యీ విషయమై ప్రస్తావించినట్లు శ్రీమతి లక్ష్మీమీనన్ వెల్లడిచేసియున్నారు. త్వరలోనే, సిలోన్ భారతీయుల పౌరసత్వపు సమస్య సంతృప్తికరముగా పరిష్కారము కాగలదను ఆశను శ్రీమతి లక్ష్మీ మీనన్ ప్రసంగము కలిగించుచున్నది. ఇది మిక్కిలి సంతోషకరమైన సంగతి. సత్వరభవిష్యత్తులో భారత ప్రధాని మరియుసింహళ ప్రధానిమధ్య ఒక సమావేశము జరుగనున్నది. ఈసమావేశములో యీ సమస్యనుగూర్చి ఉభయ దేశాలకు ఆమోద యోగ్యమైన ఒప్పందము కుదురగలదని ఆశించుచున్నాము.

ఈ నాడు సింహళములో పౌరసత్వములేని భారతీయుల సంఖ్య కొన్ని లక్షలవరకు కలదు. వీరందరు తరతరాలనుండి అక్కడ నివసించుచున్నారు, ఆదేశపు అవసరాలదృష్ట్యా వీరు అక్కడికి రప్పించుకొనబడినారు. తరువాత ఆదేశాభివృద్ధికోరకు, సౌభాగ్యం కోరకు, భారతీయులు చెమట మోడ్చి కృషిగావించియున్నారు. వీరందరును సిలోన్‌లోనే స్థిరపడదలచియున్నారు. మనకు తాము సిలోన్ పౌరులుగా వీరు భావించుకొనుచున్నారు. అందుచేత వీరికి సిలోన్ పౌరసత్వపు హక్కు కలుగజేయబడుట ధర్మసమ్మతము మరియు న్యాయసమ్మతము లైయున్నది. ఈ విధముగా ఇన్నిలక్షలమంది భారతీయుల పౌరసత్వము లేక సిలోన్‌లో నుండుట అక్కడి ప్రభుత్వానికి గౌరవ ప్రదము కాజాలదు.

తరతరాల నుండి ఆ ద్వీపములో నివసించుచున్న యీ భారతీయులకు అక్కడి పౌరసత్వము నిచ్చు సమస్యనుగూర్చి చాలకాలము నుండి చర్చలు, సంప్రదింపులు జరుగుచున్నవి. అయినప్పటికిని ఇప్పటి వరకు యీ సమస్య పరిష్కారము కాలేదు. ఇందులో మరికొంత ఆలస్యము జరుగుట సంభావ్యము కాజాలదు. ఇండియా, సిలోన్‌ల మధ్య అత్యంత సుహృద్భావ పూరితమైన సంబంధాలు కలవు. ప్రస్తుత సింహళ ప్రధాని ఉదారభావ పూరితుడని కీర్తిగాంచినారు. అంతర్జాతీయ రంగమున, ఇండియా-సిలోన్‌లు అనుసరించుచున్న విధానాలలో అత్యంత సన్నిహితత్వము కలదు. భారత ప్రధానమంత్రిపట్ల సిలోన్ ప్రభుత్వానికి గౌరవాదరాలు కలవు. ఈ పరిస్థితులలో యీ సమస్య తప్ప ఉభయదేశాలమధ్య వివాదాస్పదమైన సమస్యలు మరియేమియును లేవు. అందుచేత యీ సమస్యగూడ, పరిష్కారమగుటలో గొప్పప్రతిబంధకాలు యేమియును ఉండజాలవు. ఉభయ దేశాలమధ్య స్నేహ సంబంధాలు యీ సమస్యా పరిష్కారానికి ఉపయుక్తము కాగలవని ఆశించుచున్నాము.

చౌకధాన్యపుదుకాణాలు

నగరములో ఆహార పదార్థాల ధరలు దినదినము పెరిగిపోవుచున్నవి. ఇందువలన పరిమితమైన ఆదాయాలు కలవారు ఎంతయో కష్టపడవలసి వచ్చుచున్నది. సరసమైనధరలకు నగరవాసులైన ప్రజలకు ఆహారధాన్యాలను అందుబాటులోనుంచు ప్రయత్నాలు జరుగవలసి యుండును. ఈ అధిక ధరల వలన కలుగుచున్న వ్యయప్రయాసలు దుర్భరముగా నున్నవి. ఈవిషయమై ప్రభుత్వము సకాలములో తగిన చర్యతీసికొని, సక్రమమైన యేర్పాటులను చేయక పోయినచో, అసంతృప్తి చెలరేగగలదని నిస్సందేహముగా చెప్పవచ్చును.

స్థానిక పత్రికలలో ప్రకటితమైన ఒకవార్త ప్రకారము ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు బియ్యము, పంచదార, గోధుమలను చౌకధాన్యపు దుకాణాల ద్వారా అమ్మించు బాధ్యత ఉభయనగరాల మ్యునిసిపల్ కార్పొరేషన్‌లకు అప్పగించబడగలదని తెలియుచున్నది. ఈ సందర్భమున ఉభయనగరాల కార్పొరేషన్‌ల ప్రతినిధులు వ్యవసాయమంత్రిని కలుసుకొని పరిస్థితిని వివరించియున్నారు. వ్యవసాయ మంత్రిగారు సానుభూతితో వివరాలను తెలుసుకొని, తగు సహాయము చేయుటకు వాగ్దానము గావించినట్లుకూడ తెలియుచున్నది. ఈ చౌకదుకాణాల యేర్పాటుల సత్వరముగా జరుగవలెననియు, వీని నిర్వహణ మిక్కిలి సమర్థవంతముగా జరుగ వలెననియు, ప్రజలకు సులభముగా ప్రయాసకు లోనుగాని విధముగా ధాన్యము అందజేయు యేర్పాటు జరుగవలె ననియు, శ్రద్ధతో, జాగ్రత్తగా, యీ పనిని నిర్వహించవలె ననియు మేము సూచించుచున్నాము.

లిబిబ్‌పై చైనాకు అధికారం లేనేలేదు

భారత సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్ శ్రీ పురుషోత్తం త్రికందాస్ వివరణ

లండన్, జులై 15

కమ్యూనిస్టు దేశాలతో వ్యవహరించేప్పుడు భారతదేశం కొంతెం అతిమర్యాదను ప్రదర్శిస్తూ ఉంటుందని భారత సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్ శ్రీ పురుషోత్తం త్రికందాస్ యిక్కడ బ్రిటిష్-టిబెటు సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. అంతర్జాతీయ కమ్యూనిజం పరిభాషలో భారతదేశానికి పట్టబడలేదు అనికూడా శ్రీ త్రికందాస్ అన్నారు

జెనీవాలోని జూరిస్టు కమిషన్‌కు శ్రీ త్రికందాస్ టిబెట్‌లో చైనా దురంతాల్ని గురించి ఒక నివేదిక సమర్పించారు. ఆ నివేదిక నేడే ప్రకటింపబడుతుంది. జెనీవాకు బయలుదేరుతూ ఆయన బ్రిటన్‌లో కొన్నాళ్ళు గడుపుతున్నారు-

శ్రీ త్రికందాస్ తన ప్రసంగంలో చైనా, ఇండియా, బ్రిటన్‌లతో సంబంధించి టిబెట్ చరిత్రను వివరీకరించారు. టిబెట్‌పైన సర్వాధికారాలను తాము కొనసాగించడానికి హక్కులు ఉన్నాయని చైనా క్లెయిం చేయడం చారిత్రకంగా కానిరాజకీయంగా కాని భ్రమ మాత్రమేఅని శ్రీ త్రికందాస్ భావించారు.

బ్రిటిషిండియా, భారత ప్రభుత్వాల మాజీ ప్రతినిధి హ్యూగ్‌రిచర్డ్‌సన్ అక్కడఉన్న తొమ్మిది సంవత్సరాల్లోనూ టిబెటుపై చైనా సర్వాధికారాలు ఫలాయించడమంటూ తాను రుగనని చెప్పినట్లు శ్రీ త్రికందాస్ పేర్కొన్నారు.

తర్వాత భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత టిబెటు వ్యవహారంలో బ్రిటన్-టిబెటుల మధ్యగల ఒప్పందాలెట్టివో గట్టిగా పరిశీలించకుండానే చైనా సర్వాధికారాలను ఒప్పుకుంది అప్పట్లో టిబెటు స్వతంత్ర ప్రతిపత్తిని మన్నిస్తామని చైనా ఇండియాకు హామీఇచ్చింది. ఇంకా ఆఒప్పందం నిరాఆరనేలేదు; ఒక ప్రక్క టిబెటుమీద చైనాదాడి సాగించింది. టిబెటులో విప్లవం ఎవరో కొద్దిమంది ప్యూడల్ భూస్వాములు లేవదీసినదని చైనా అంటున్నది కాని వ్రధా విన్నెహూయే స్వయంగా టిబెటు విప్లవం జాతీయమైనదని చెప్పారు. భారతదేశంలో 20 వేల మంది టిబెటు శరణార్థులున్నారు. వీరే టిబెటు విప్లవకొందరు ప్యూడల్ శక్తులు నిర్వహించినది కాదనడానికి నిదర్శనం అని శ్రీ త్రికందాస్ పేర్కొన్నారు.

శరణార్థులుగా వచ్చినటిబెటన్లంతా చైనా కమ్యూనిజాన్ని, మత విరుద్ధ ప్రచారాన్ని, కాలనైజేషన్‌ను సహించలేక వచ్చిన పేదరైతాంగం అని శ్రీ త్రికందాస్ అన్నారు.

బ్రిటిష్ టిబెటు సంఘంవారు యీ సమావేశంలో చైనా దాడినివిరమిస్తూ తీర్మానించారు. అంతేకాక ఐక్యరాజ్య సమితి యీ సమస్యను చర్చించాలని కూడా కోరారు-

.....

సిరిసిల్ల గీత సహకార సంఘం

25 వేల పైచిలుకు గల్లంతు!

సిరిసిల్ల, జులై 15

సిరిసిల్ల గీత సహకార సంఘం రెండు సంవత్సరముల క్రితంనుండి 148 మంది వాటాదార్లతో స్థాపించబడి అధ్యక్షులుగా శ్రీ బి. రాజులు, ఉపాధ్యక్షులు కోళాధిపతిగా తీగల అంజయ్యల నాయకత్వమున నడుస్తున్నది.

గత సంవత్సరము పొందుబాట్లయందే రు. 26041-41 కాజేయబడినట్లు ఆరోపించబడుతున్నది- అలాగే ఈ సంవత్సరము కూడా సుమారు 14 వేల రూపాయిలు వాడుకున్నట్లు లెక్కల్లో వ్రాయబడి ఉన్నదట.

ప్రభుత్వం వెంటనే జోక్యం కలిగించుకొని సొసైటి డబ్బును దుర్వినియోగానికి బాధ్యులైనవారిపై తగు చర్య తీసుకుంటుందని ఆశించబడుతున్నది. [ఒ పి]

సింహళంలో అగ్గిపెట్టెల కొరత

ఎందుకో ప్రభుత్వానికి అర్థంకాని పరిస్థితి

కొలంబో, జులై 15

సింహళంలో అగ్గిపెట్టెల కొరత ఏర్పడింది. దీన్ని తట్టుకోడానికై కిసెలల అవసరాలకు సరిపడినన్ని అగ్గిపెట్టెల్ని సింహళ ప్రభుత్వం భారతదేశంనుండి దిగుమతి చేసుకోగలదని తెలుస్తున్నది.

ఏడాదికి 26 వేల అగ్గిపెట్టెలుసింహళంలో ఎప్పటిలాగేతయారవుతుండగా కూడా యీకొరత ఎందుకేర్పడిందో ప్రభుత్వానికి అర్థంకావడంలేదు.

అమెరికాలో ఉక్కు కార్మికుల సమ్మె

రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రధాన సమ్మెల్లో ఆరోది

న్యూయార్క్, జులై 15

గతరాత్రి 12 గంటలు దాటిన తర్వాత నుండి అమెరికాలోని ఉక్కు కర్మాగారాలన్నీ మూతపడ్డాయి.

అమెరికా అంతటా యునైటెడ్ ఉక్కుకర్మాగార కార్మికుల సంఘం సభ్యులు మొత్తం 5 లక్షల మంది దేశవ్యాప్తంగా సమ్మె ప్రారంభించారు. గత పదివారాలుగా సంప్రదింపులు సాగినప్పటికీ, ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ ఎన్నో విజ్ఞప్తులుచేసినప్పటికీ యీ సమ్మె నిరోధించబడలేదు ఈ సమ్మె అమెరికా చరిత్రలో సుదీర్ఘకాలం సాగే సమ్మెగా కార్మికులు, యజమానులూ కూడా భావిస్తున్నారు.

అమెరికాలో ఉక్కు కర్మాగారాలన్నీ మూతపడినందున దానిప్రభావం ఆర్థిక రంగంమీద ఉండగలదని అభిజ్ఞులు భావిస్తున్నారు. ఈ మూతపడిన కర్మాగారాలన్నింటా కలిపి అమెరికా అవసరాల్లో 55 శాతం మేరకు లభించే ఉక్కు ఉత్పత్తి అయ్యేది.

కార్మిక యూనియన్ వారు ప్రతి పని గంటకు 15 సెంట్ల జీతం పెంచాలని కోరారు. అలా గనక పెంచితే ఉత్పత్తి ధర ఎక్కువై ఉక్కు ధరలు పెరిగి ద్రవ్యోల్బణస్థితి ఏర్పడుతుందని యజమానుల ప్రతినిధులు వాదిస్తున్నారు

రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఇది ప్రధానమైన ఉక్కు కార్మికుల ఆరవ సమ్మె.

ఉక్కు కర్మాగారాల్లో సమ్మె ప్రారంభం కాగానే పెన్సిల్వేనియా టైల్‌రోడ్ కంపెనీవారు తమ రవాణాలో 20 శాతం ఉక్కు కాంట్రాక్టు అరిలేనందున 8 వేలమంది కార్మికులను పనినుండి తొలిగించాల్సి వస్తున్నట్లు ప్రకటించారు. ఇలాగే బొగ్గు గనులలోను, రోడ్ రవాణాలోను, నదీ వంతెనలలోను పనిచేస్తున్న ఎందరో వేలమంది కార్మికులకు ఇందువల్ల నిరుద్యోగం సంభవించవచ్చు. సమ్మె కొనసాగితే అమెరికా అంతటా పెద్ద పెద్ద నిర్మాణాలన్నీ ఆగిపోవలసి వస్తాయట.

మహా అయితే యీ సమ్మె ఆరు వారాల్లో ప్రెసిడెంటు జోక్యాన్ని అవసరం చేయవచ్చునని అనుకుంటున్నారు. అప్పుడు ప్రెసిడెంటు జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించి సమ్మె విరమించాలని కోర్టు ఉత్తర్వును కోరవచ్చునట.

వరద నీటిలో బోటు మునిగి నల్గురి మృతి

కాళీ నదిలో సంఘటన

కార్వార్, జులై 14

వరదలకు పొంగి ప్రవహిస్తున్న కాళీనదిలో దివేగివద్ద ఒక బోటు మునిగి నలుగురు చనిపోయారు. జిల్లా అంతటా వరదల బీభత్సంఉంది. అధిక వర్షాలు పడుతున్నవి.

ఏకగ్రీవఎన్నికలు ఐక్యతకు దోహదం చేస్తాయి

సికింద్రాబాద్ కొత్తమేయరును కూడా అలా ఎన్నుకోవాలని ముఖ్యమంత్రి ఉద్బోధ:

ఉభయకార్పొరేషన్లు చేసిన కృషి ప్రశంస

సికింద్రాబాద్, జులై 15

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి ఉదయం నెహ్రూనగర్ (మారేడుపల్లి) లో ప్రణాళికా ప్రచార సప్తాహ సందర్భంగా సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పాటుచేసిన ఉత్సవంలో తక్కువ ఆదాయం వచ్చేవారి గృహవసతి కాలనీకి శంకుస్థాపనం గావిస్తూ ఏకగ్రీవ ఎన్నికలు ఐక్యకృషికి, కొత్తవారి ప్రవేశానికి దోహదంచేసి అభివృద్ధి కార్యక్రమాల పురోగమనానికి తోడ్పడునన్నారు.

ప్రస్తుత మేయర్ పదవీకాలం పూర్తికాగానే ఏకగ్రీవంగా కొత్తమేయర్‌ను ఎన్నుకోవలసిందిగా ఆయన కార్పొరేటర్లకువిజ్ఞప్తిచేశారు. ప్రస్తుత కార్పొరేటర్లు కొత్తవారికి అవకాశమివ్వాలనీ, అవిధంగా సమస్యల్ని ఎదుర్కోడానికి దోహదం చేయాలని ఆయన అన్నారు.

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ అభివృద్ధిట్రస్టుల సమష్టికృషితో ఈగృహ వసతి కాలనీ నిర్మించబడుతుంది. తక్కువ ఆదాయము వచ్చేవారికిది ఉద్దేశించబడింది. అందులో 36 రెండు గదుల ఇండ్లు అద్దెకొనుగోలు విధానంపై ప్రజలకు హౌసింగ్ బోర్డుచే కేటాయించబడుతాయి.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పౌరులకు సౌకర్యాల్ని కల్పించడంలో హైదరాబాద్, సికింద్రాబాద్ కార్పొరేషన్లు చేస్తున్న మంచి కృషిని ప్రశంసించారు.

హైదరాబాద్‌లో ఉన్నతభవనాలు నగరమంతా వ్యాపించి ఉన్నవి. అయితే ఒకదానికొకటి చాలదూరం. అయినా మధ్యతరగతి, పేద తరగతి ప్రజలు యిండ్లు లేక బాధపడుతున్నారు- మట్టియిండ్లు, మురికిపేటలు కార్పొరేషన్‌కు సమస్యగా పరిణమించినవి- ఈ ప్రదేశాలలో నివసించే ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారికంటె ఎక్కువగా బాధపడుతున్నారు. గ్రామాలలోని వారికి మంచిగాలి, వెలుతురు అయినా వుంటుంది.

సికింద్రాబాద్ మేయర్, కార్పొరేటర్లు చేసిన కృషిని ప్రశంసిస్తూ, త్వరలో ప్రస్తుత మేయర్ పదవీకాలం ముగుస్తుందనీ, అప్పుడు కొత్త మేయర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రజా సౌకర్యాల అభివృద్ధికి మరింత కృషిచేయాలనీ ఆయన కార్పొరేటర్లకు విజ్ఞప్తిచేశారు.

గరీబ్‌నగర్ పేరును మార్చి తన సర్వస్వాన్నీ ప్రజాసేవకు అంకితం చేసిన స్త్రీయని జ్ఞాపకార్థం ప్రకాశం నగరం అని పెట్టనందుకు ముఖ్యమంత్రి హర్షం వెలిబుచ్చారు.

ముఖ్యమంత్రి నెహ్రూనగర్‌కు ప్రారంభోత్సవం చేసి ఆ ప్రాంతంలో కొత్తకాలనీకి శంకుస్థాపనం చేశారు. వనమహోత్సవం సందర్భంగా ఒక మొక్కను కూడ నాటారు.

ఆంతకుముందు ప్రజారోగ్యం, స్థానిక స్వపరిపాలనాశాఖ కార్యదర్శి శ్రీ ఎల్-ఎన్- గుప్త అంతకుముందు ముఖ్యమంత్రికి స్వాగతం చెబుతూ పెద్ద నగరాలలో మురికిపేటల నిర్మూలన చాలా అవసరమని ప్లానింగు కమిషన్ భావిస్తున్నదన్నారు. మురికిపేటలు అన్నివిధాల అవస్థాలకూ హేతువు. గృహ వసతి పథకాల అమలుకు రాష్ట్రానికి పదిలోట్లు కేంద్రంనుండి రాష్ట్రానికి లభించగలవనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు- ఆ డబ్బుతో ఉభయ నగరాలలోని మురికిపేటల్ని నిర్మూలించవచ్చు-

తృతీయ ప్రణాళికా కాలంలో రాజధాని నగరంలో నీటినరఫరావిధానం అభివృద్ధికి రు- 4 కోట్లు సమకూర్చబడగలవని ఆశపడన్నారు.

అంతకుముందు సికింద్రాబాదు మేయర్ శ్రీ ఎ- నారాయణస్వామి ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తూ ప్రథమ పంచవర్ష ప్రణాళిక చివరి సంవత్సరంలో సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు రెండున్నర లక్షల రూపాయల ఋణాన్ని మంజూరి చేయగా, మరో 90 వేలను కార్పొరేషన్ గృహవసతి పథకాలకు వినియోగించినదన్నారు. కార్పొరేషన్ 63 ఒక గది యిండ్లను, 23 రెండు గదులయిండ్లను యీ డబ్బుతో నిర్మించినది. మారెడ్‌పల్లిలో 14 రెండు గదులయిండ్లు నిర్మించబడినవి.

బేగంపేట, గరీబ్‌నగర్, గొల్లకొమరయ్య స్థలాలలో మురికిపేటల నిర్మూలనకు మూడులక్షల 39 వేల 500 రూపాయలతో కార్పొరేషన్ మరో మూడువధశాల్ని రూపొందించినది.

సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ ధర్మరాజ్ మధూర్ వందనసమర్పణం గావించారు.

ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ డా॥ సి. ఆర్- నాయుడు, కార్పొరేటర్లు, ఉభయనగరాల ప్రముఖులు ఈ ఉత్సవానికి హాజరయినారు-

నర్మదానది వరదలు

బ్రోచ్‌పట్టణం మునుక

మారత్, జులై 15

నర్మదానది యింకా పొంగి ప్రవహిస్తూనేఉన్నది- బ్రోచ్‌పట్టణం తదితర సమీప గ్రామాలలోని పల్లపు ప్రాంతాలుమునిగిపోయినట్లువార్తలు వస్తున్నవి. బ్రోచ్‌పట్టణంలో కొన్ని చోట్ల బొడ్డులోతున నీరునిలిచిఉంది.

నిన్న ఉదయంనుండి వరదమట్టం పెరుగుతున్నది-'జిల్లాకలక్టర్ కుమారి రాజ్మి పెరిఖ్ యితరఉద్యోగులు, సాంఘికసేవకులతో కలసి ఆప్రాంతాలలో పర్యటించి సహాయచర్యల్ని గైకొంటున్నారు-

వరదబాధితులకు విరివిగా విరాళాలు

శ్రీమతి లలితాసదాశివ్ ఉద్బోధ

హైదరాబాద్, జులై 15

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసయిటీ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షురాలు శ్రీమతి లలితాసదాశివ్ యిటీవలి కాశ్మీర్, అస్సాం వరదబాధితుల సహాయార్థం ఉదారంగా విరాళాలు నివ్వవలసిందిగా రాష్ట్రప్రజలకువిజ్ఞప్తి చేస్తున్నారు.

కాశ్మీర్ లోయలోనూ, అస్సాంలోనూ మునిగెన్నడూ లేనంతగా వరదలుసంభవించినవనీ, అనేకగ్రామాలు మునిగిపోయినవనీ ఆమె అన్నారు- వరదబాధితులకు సహాయంచేయవలసిందిగా ఆమెప్రజల్ని కోరారు- కొత్తబట్టలు, పాతదెప్పులు, బియ్యం,రూపంలో విరాళాల్ని పంపవచ్చునని ఆమె పేర్కొన్నారు-

కమ్యూనిస్టులు చెప్పేది ఒకటి చేసేది ఒకటి

ఇందుకు టిబెట్ సమస్య నిదర్శనమని బొంబాయి మంత్రి ప్రస్తావన

బొంగాబాద్, జులై 15

"కమ్యూనిస్టులకు జాతీయ దృక్పథమంటూ లేనేలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానంలో వారికి నమ్మకంలేదు" అని బొంబాయి సహకార మంత్రి శ్రీ టి. ఎస్ భరే ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

ప్రజాస్వామ్య విధానంలో తమకు నమ్మక మున్నట్లు కమ్యూనిస్టులు అమృతసర్ తీర్మానంలో పేర్కొన్నారేగాని ఆదంతా మోసగింపు. నిజాయితీ దూరమైన విషయం అని ఆయన అభిప్రాయం వెల్లడించారు.

కమ్యూనిస్టులు తాము ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉంటామని మాట్లాడుతారేగాని వారి ప్రవర్తన వేరుగా ఉంటుంది. ఇందుకు ఇటీవలి నిదర్శనం టిబెట్ వ్యవహారం అని శ్రీ భరే అన్నారు.

ప్రజల జీవన స్థాయి అభివృద్ధే ప్రణాళికా లక్ష్యం

నల్లగొండ జిల్లాలో ప్రణాళికా సప్తాహాన్ని ప్రారంభిస్తూ కలెక్టర్ శ్రీ శ్రావణకుమార్ వివరణ

నల్లగొండ, జులై 15

నల్లగొండ జిల్లా కలక్టర్ శ్రీ శ్రావణకుమార్ నల్లగొండలో ప్రణాళికా ప్రచార వారోత్సవాలను ప్రారంభించారు.

ప్రజల జీవనస్థాయినిఅభివృద్ధి పరిచి వివిధ అభివృద్ధి రంగాలలో నిర్ణీత అంచనాలను సాధించడానికి పంచవర్ష ప్రణాళికలు రూపొందించబడుతున్నవని శ్రీ శ్రావణకుమార్ అన్నారు. ప్రథమపంచవర్ష ప్రణాళిక సమయంలో వ్యవసాయోత్పత్తిని అధికం చేయడంపట్ల శ్రద్ధచూపబడింది. ఆహారోత్పత్తి రంగంలో మంచి అభివృద్ధి సాధించబడిందికూడ.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో జరిగిన అభివృద్ధిని కూడ ఆయన వివరించారు. ప్రథమపంచవర్ష ప్రణాళికలో నల్లగొండజిల్లాకు రు.2 కోట్లే కేటాయించబడగా రెండో ప్రణాళికలో రు- 7కోట్లకు ఆమొత్తం పెంచబడిందని ఆయనన్నారు. వరదబాధితులకు విరాళాలు యివ్వాల్సిందిగాకూడ ఆయన విజ్ఞప్తి చేశారు-

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి కూడ ప్రసంగించారు-

మెదక్‌లో వారోత్సవం

మెదక్, జులై 15: మెదకులో కలక్టర్ ప్రణాళికా వారోత్సవాల్ని ప్రారంభించారు. ప్రణాళికా వివరాల్ని తెలుసుకోవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామప్రజల పరిపూర్ణ సహకారాన్ని సాధించడానికిగాను కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమంపై పరిపూర్ణమయిన విజ్ఞానాన్ని వారికి బోధించాలి- ఈ కార్యక్రమం, దానిఆశయాలు, గ్రామ పునర్నిర్మాణంలోని వివిధ అంశాలను ప్రతి గ్రామానికి చేరేటట్లు చూడాలి.

కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమం దారిద్ర్యం, వ్యాధి, అజ్ఞానాల్ని రూపుమాపడానికి ఉద్దేశించబడింది.

ప్రణాళికను జయప్రదం చేయడానికి పరిపూర్ణ సహకారాన్ని వ్యవసాయదారులు ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ గోవిందరావు ఈగోష్ఠిలో పాల్గొంటూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. దేశంముందున్న ప్రధానసమస్యఆహార సమస్య అని ఆయనన్నారు. వ్యవసాయోత్పత్తిని ఉత్తమ సేద్యపద్ధతుల ద్వారా అభివృద్ధిచేయడమే యీ సమస్యా పరిష్కారానికి మార్గమన్నారు. కొత్తవ్యవసాయ పద్ధతుల్ని రైతులకు చేర్చాలి.

జిల్లా పశువైద్య శాఖాధికారి శ్రీ పురుషోత్తమరావు, సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఆర్- విజ్ఞప్తిరావు, బాపూరావుకూడ ప్రసంగించారు.

కరీంనగరంలో

కరీంనగరం, జులై 15: కరీంనగరంలో కూడ ప్రణాళికా ప్రచార వారోత్సవం ఉత్సాహవంతంగా జరుపబడింది. ప్రశాంత పేరిలో ఉత్సవం ప్రారంభమయినది. ఆ తరువాత జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. చొక్కారావు, [ఎం. ఎల్- ఏ-]అధ్యక్షతలో బహిరంగసభ జరిగింది. రాత్రి వినోద కార్యక్రమం యేర్పాటు చేయబడింది.

[ఎ. ఎన్. ఎస్.]

పుదుచ్చేరి ప్రతినిధిసభ ఎన్నికలు

మాహేనుండి కాంగ్రెసు-పి.ఎస్.పి. ఉమ్మడిపోటి

త్రివేండ్రం, జులై 15

పుదుచ్చేరి ప్రతినిధిసభకు మాహేనుండి గల మూడుస్థానాల్లో రెంటికిగాను కాంగ్రెసు పోటీచేయగలదని కేరళ పి-సి-సి- కార్యదర్శి ముస్తాఫా నేడు ప్రకటించారు. ఈఎన్నికలుత్వరలోనే జరుగనున్నాయి. మూడోస్థానానికి ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థి పోటీచేస్తారు.

కాంగ్రెసు నామినీలు వీరు: సి.ఇ. భరతన్, సి-ఎన్- పురుషోత్తమన్, సి-ఎస్-పి. నామినీ: పి. కె. రామన్

నిన్న యిక్కడకాంగ్రెసుపి ఎస్.పి ముస్లింలీగ్ సంయుక్త స్థాయిసంఘం సమావేశమై యీఎన్నికల్లో ఉమ్మడిగానే పోటీచేయాలనినిర్ణయించింది.

కేంద్ర పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్ల సమావేశం

బెంగుళూరు, జులై 15

ఐదవఅఖిలభారత కేంద్రపి-డబ్ల్యు-డి- కంట్రాక్టర్ల సమావేశం నూరు నింది. కేంద్ర సిద్ధాంతాలు, గృహాలు, సరఫరాశాఖ మంత్రి (శ్రీ) కె-సి. రెడ్డి అధ్యక్షత వహించారు.

కంట్రాక్టర్లు సెక్యూరిటీ డిపాజిట్ల క్రింద చెల్లించేసొమ్ము తగ్గింపు, కంట్రాక్టర్ల రిజిస్ట్రేషను, వర్గీకరణ, కంట్రాక్టర్ల క్రింద పనిచేసే కూలీలకు కల్పించవలసిన సౌకర్యాలు అర్హత పొందిన ఇంజినీర్ల నియామకం, బాల కార్మికుల నిషేధం, మొదలైన అంశాలపై అంగీకారం కుదిరింది.

కంట్రాక్టర్ల- బిల్లుల చెల్లింపు విషయంలో కాలయాపన జరగకుండానూ అట్టి ఆలస్యాన్ని నివారించడానికి తగిన చర్యలను సూచించడానికి కంట్రాక్టర్ల సంస్థల ప్రతినిధులతో ఒక స్థాయీ సంఘాన్ని నెలకొల్పడానికి అంగీకరించారు. కంట్రాక్టర్ల యితర కోర్కెలను పరిశీలించడానికి ప్రభుత్వం అంగీకరించింది. శ్రీ కె-సి రెడ్డి శమప్రసంగంలో కంట్రాక్టర్లకు ధన్యవాదాలు చెప్పి వారు ఎక్కువగా సహకరించాలని కోరారు. కేంద్ర వర్కు,గృహాలు సరఫరాశాఖ ఉపమంత్రి శ్రీ ఎ- కె- చాందా, ఆ మంత్రిత్వశాఖ ఉద్యోగులూ, కేంద్ర పి-డబ్ల్యు-డి కంట్రాక్టర్లు ఈ సమావేశానికి హాజరైనారు.

డా॥ రాధాకృష్ణ న్యూయార్క్ రాక

న్యూయార్క్, జులై 15

భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ మూడువారాల పర్యటనపై నిన్న యిక్కడికి వచ్చారు. విశ్వవిద్యాలయములో డా॥ రాధాకృష్ణకు ఐక్యరాజ్య సమితిలోని భారత ప్రతినిధి (శ్రీ) ఝా కాన్సుల్ జనరల్ (శ్రీ) గోపాల మీనన్, భారత విద్యార్థి సంఘ ప్రతినిధులు స్వాగతమిచ్చారు.

డా॥ రాధాకృష్ణ యిక్కడ ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి గల అంతర్జాతీయ సంబంధాల్ని గురించి ప్రసంగిస్తారు.

దోపిడీదొంగల సమాచారం

చెప్పినవారికి మధ్య ప్రదేశ్‌లో బహుమతులు

భోపాల్, జులై 15

మధ్యప్రదేశ్‌లో అలజడికి కారణంగా ఉంటున్న 18 మంది దోపిడీదొంగల్ని అరెస్టుచేయడానికి అనువు గా సమాచారం అందజేసిన వారికి రు. 7700 వరకుబహుమతులు ఇవ్వబడుతాయని మధ్యప్రదేశ్ పోలీసు ఐ. జి. ఒకప్రకటన చేశారు.

ఈ బహుమతులు రు- 200 నుండి రు-500 వరకూ ఉన్నాయి.

ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీల కృషి

మేనెలలో 25537 మందికి ఉద్యోగాలు

న్యూఢిల్లీ, జులై 15

ఈ సంవత్సరం మే నెలలో ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీల ద్వారా 25,537 మందికి ఉద్యోగాలు దొరికాయి గత నెలలో యీ కార్యాలయాలద్వారా ఉద్యోగాలు పొందిన వారిసంఖ్య 22,575 ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, పంజాబ్ బొంబాయి, మదరాసు రాష్ట్రాలలోనే ముఖ్యంగా ఈ పెరుగుదల కానవస్తోంది.

మే నెలలో 5551 మందికి కేంద్ర ప్రభుత్వ కొలువులోనూ, 14,552 మందికి రాష్ట్ర ప్రభుత్వ కొలువులోనూ, 3113 మందికి ప్రభుత్వసహాయం పొందే సంస్థలలోనూ, స్థానిక సంస్థలలోనూ, మిగిలినవారికి యితర యజమానులవద్దా దొరికాయి.

సమీక్షాకాలంలో 7888 మందియజమానులు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి కార్యాలయాలను ఉపయోగించుకున్నారు- ఏప్రిల్‌లో వీటినిఉపయోగించుకున్న యజమానులసంఖ్య 7885. ఎక్స్ఛేంజీలకు వారు తెలియజేసిన ఖాళీల సంఖ్యకూడా 41,896 నుంచి మే లో 44,122కు పెరిగింది.

సమీక్షాకాలంలో ఉద్యోగాలు కావాలంటూ యీ కార్యాలయాలలో తమపేర్లను 1,94,396 మంది నమోదుచేయించుకున్నారు. ఏప్రిల్ నాటిసంఖ్య కంటే యిది 3,142 తక్కువ.

మే నెలాఖరునాటికి యీ కార్యాలయాల జాబితాలో ఇంకా12,52,214 మంది దరఖాస్తుదారుల పేర్లున్నాయి. అంతకుముందు మాసం నాటి సంఖ్య కంటే యిది 15,226 ఎక్కువ.

మామిడిపండ్లప్రదర్శనం: బహుమతి ప్రదానం

యు- పి. కి రన్నింగ్ షీల్డు

న్యూఢిల్లీ, జులై 15

భారత వ్యవసాయ పరిశోధనా సంఘంవారేర్పాటుచేసిన అఖిల భారత మామిడిపళ్ల ప్రదర్శనంలో బహుమతులుపొందిన పండ్ల రకాలు పెంచినవారికి నిన్న కేంద్రార్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయి బహుమతులు అందజేశారు.

ఉత్తమఫలంగా పాటియాలా జిల్లా సామన అనుబోట నర్సరీలో పెంచబడిన "ఖాసుల్ ఖాస్" ఫలం బహుమతిని అందుకొన్నది. రెండో బహుమతి గురుదాస్‌పూర్ జిల్లాలోని ఖాదియన్‌వద్ద ప్రభుత్వ తోటల్లో పెంచబడిన దసేరి ఫలానికి లభించింది.

ఒక షహారన్‌పూర్ రైతు అన్ని రకాల మామిడిపండ్లు అధికసంఖ్యలో పండించి రన్నింగ్ షీల్డు యు- పి- కి చెందడానికి సాయపడ్డాడు.

ఈ ప్రదర్శనంలో మొత్తం వంద బహుమతులు అందజేయబడ్డాయి.

తృతీయ ప్రణాళికాంతానికి 110 మిలియన్ టన్నుల ఆహారోత్పత్తి

అవశ్యకమని ఢిల్లీ చర్చలలో తెలివిడి

న్యూఢిల్లీ, జులై 15

తృతీయ ప్రణాళికాంతానికి దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తిని వంద-నూటపది మిలియన్ టన్నుల వరకు పెంచాల్సిన అవశ్యకత నిన్న ఢిల్లీలో జరిగిన ఒక సమావేశంలో వివరించబడింది.

వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ కె-ఆర్- దామ్‌లే అధ్యక్షతన ఈచర్చలు వ్యవసాయశాఖ కార్యాలయములోనే జరిగాయి; కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ఉద్యోగులు కూడా హాజరయినారు.

తృతీయ ప్రణాళిక వ్యవసాయపథకానికి సంబంధించిన అధికార స్థాయి సమావేశాలకు ప్రాతిపదికగా నిన్న ఈ చర్చలు జరిగాయి.



నాగార్జునసాగర్ వద్ద భారీయంత్రాల నిర్వహణలో సంవత్సరంపాటు శిక్షణపొందిన 40 మంది సాంకేతికులకు జులై 6న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పట్టపదానం గావించారు. ఈ కేంద్రనిర్వహణలో సహాయపడుతున్న అమెరికా టి-సి-ఎం తరపున ఎడ్విన్ స్మిట్టు ఈ సందర్భంలో ప్రసంగిస్తున్నారు. ఈ కేంద్రం నిర్వహించే కేంద్ర జల విద్యుత్‌సంస్థ ప్రతినిధి శ్రీ యాదవ్ మోహన్ ముఖ్యమంత్రి ప్రక్కన ఉన్నారు.

స్టేట్ కాంగ్రెసు ఉద్యమంలో పాల్గొన్నవారు

రాజకీయ బాధితుల నిర్వచనం క్రిందికి తేబడాలని ప్రభుత్వానికి ఎ. పి. సి. సి. కార్యవర్గం సిఫార్సు

హైదరాబాద్, జులై 15

రాష్ట్ర ప్రభుత్వం యితర ఏర్పాట్లన్నీ సాధ్యమైనంత త్వరలో పూర్తి కావించిన తర్వాత చవుకధరల దుకాణాల్ని తెరిచి ఆహారధాన్యాల్ని పంపిణీ చేయడానికి పూనుకోవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిన్న సమావేశమై కోరింది.

శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు. రాజకీయ బాధితుల పిల్లలకు విద్యా సౌకర్యాలు కల్పించే పథకంలో మాజీ హైదరాబాద్ రాష్ట్రమందు 1947-48 లో స్టేట్ కాంగ్రెసు ఉద్యమంలో పాల్గొన్నవారినికూడా రాజకీయ బాధితుల నిర్వచనం క్రిందికి చేర్చాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఎ- పి- సి-సి- కార్యవర్గం మరో తీర్మానం చేసింది.

రాష్ట్రంలో మత, కుల, ప్రాంతీయ తత్వాలను అరికట్టేందుకుగాను సంస్థను పటిష్ఠ పరిచేందుకుగాను ప్రదేశ్ స్థాయిలో మైనారిటీ విభాగాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కూడా ఎ-పి-సి-సి- కార్యవర్గం అధ్యక్షునికి అధికార మిచ్చింది.

తెలంగాణ ప్రాంతంలో కల్లుగీత సహకార సంఘాలను గురించి ఆలోచించేందుకు శ్రీ యు తులు ఎన్. రామచంద్రారెడ్డి, కొండా లక్ష్మన్, కె. అచ్యుతరెడ్డి, కె. చొక్కారావులతో కూడిన ఉపసంఘం ఏర్పాటు చేయబడింది.

ఈ సమావేశంలోనే సంస్థాగత ఎన్నికల నియమ నిబంధనలు కార్యక్రమం రూపొందించ బడింది.

హిందూపురం- బెంగుళూరులమధ్యబస్‌సర్వీసు

ఉభయ ప్రభుత్వాలకు విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 15

ఆంధ్రప్రదేశ్‌లో మైసూరు సరిహద్దులోగల వాణిజ్య కేంద్రం హిందూపురంనుండి బెంగుళూరు నగరానికిగల ప్యాసింజర్ బస్ సర్వీసుమ ఒక ఒప్పందానికి రావలసిందిగా హిందూపురం ప్రజలు ఆంధ్రప్రదేశ్, మైసూరు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు

బెంగుళూరు నగరంనుండి హిందూపురానికి 69 మైళ్ళ దూరం ఉంది. ప్రస్తుతం విదుర స్వగం వరకూ బస్ సర్వీసు ఉంది. అక్కడినుండి 10 మైళ్ళ దూరంగల హిందూపూర్‌కు ఆ సర్వీసును విస్తరింపజేయాలనే ఆలోచన ఉంది.

ఇండోర్ పట్టణ పరిస్థితి

కావేరీనది వరదల తగ్గుదల

ఇండోర్, జులై 14

ఇండోర్ పట్టణంగుండా ప్రవహించే కావేరీనది వరదలు తగ్గుదలను సూచిస్తున్నాయి. నిన్న సాయంత్రం తమ తమ నివాసాలను ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళిన పల్లపు ప్రాంత ప్రజలు తిరిగి తమ తమ గృహాలకు చేరుకొంటున్నారు.

పంజాబ్ గవర్నర్‌కు స్వల్ప గాయాలు

అయినా కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవానికి అధ్యక్షతా నిర్వహణ

చండీగఢ్, జులై 15

నిన్న మధ్యాహ్నం పంజాబ్ గవర్నర్ శ్రీ ఎస్-పి-గాడ్గిల్ ప్రయాణం చేస్తున్న కారు అంబాలా-చండీగఢ్ రోడ్ లో చండీగఢ్‌కు 18 మైళ్ళ దూరాన రోడ్డుమీదనుండి ప్రక్కకు జారి ఒక చెట్టుకు కొట్టుకోగా గవర్నర్‌కు గాయాలు తగిలాయి. కారు పూర్తిగా చెడిపోయింది.

అయినప్పటికీ నిన్న సాయంత్రమే గవర్నర్ శ్రీ గాడ్గిల్ రాజభవన్‌లో ఒక సమావేశానికి అధ్యక్షత వహించి పంజాబ్ మంత్రివర్గంలోనికి కొత్తగా చేర్చుకోబడిన యిద్దరు మంత్రులకు ప్రమాణాలు స్వీకరింప జేశారు.

ఇరాక్‌లో వచ్చే యేడు ఎన్నికలు

ప్రధాని జనరల్ కాశిం ప్రకటన

బగ్దాద్, జులై 15

ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీంఖాసిం గత రాత్రి ఒక ప్రకటనచేస్తూ ఇరాక్ జాతీయ కౌన్సిల్ వచ్చే యేడు స్వేచ్ఛాయుతమైన ఎన్నికలద్వారా ఎన్నుకోబడుతుందని తెలిపాడు.

రిఫరెండం తీసుకోబడిన తాత్కాలికశాశ్వతమైన రాజ్యాంగం నిర్ణయమౌతుందని దేశంలో రాజకీయ జీవితం తిరిగి వచ్చేయేడాది జనవరి 6 నాటికి ప్రారంభింపబడుతుందనీ కాశిం అన్నాడు-ఆ రోజు ఇరాక్ సైనిక దినోత్సవం జరుగుతుంది-

ఆయన నిన్న బాగ్దాద్ సైనికకళాశాలలో 200 మంది విద్యార్థులతో ముచ్చటిస్తూ పై ప్రకటన చేశాడు.

ప్రపంచంలోకి పెద్దదైన ప్లాస్టిక్ బెలూను

అమెరికా ప్రయోగం

మిన్నెపోలిస్, జులై 14

హడ్సన్ అఖాతంవద్ద ప్రపంచంలో కెల్లా అతి పెద్దదయిన ప్లాస్టిక్ బెలూన్‌ను యునైటెడ్‌స్టేట్సు నౌకాదళం ఎగురవేసినది.బెలూన్ 4.48 అడుగుల పొడవు 6మిలియన్ క్యూబిక్ అడుగుల వైశాల్యంకలది. ఇందు 178పాంక్లియంత్రపరికరాలు కాస్మిక్ కిరణాల పరిశోధన నిమిత్తం ఉంచబడినవి.

సినిమా కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405-4 మీ (740 కిలోసై)

శుక్రవారం, జూలై 17

ఉ॥6-30 సుప్రభాత్[ఎ-రి], 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని:నారాయణతీర్థులవారి తరంగాలు, 7-00 తె-వా, 7-15 కర్ణాటకగాత్ర సంగీతం, 7-40 గాంధీచర్చ [విజయవాడ నుండి రిలే], 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 భజన్(ఎ,బి) 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము [విజయవాడ నుండి రిలే], 1-00 స్త్రీల కార్యక్రమము[హిందీ] 1-30 గీత్,భజన్[తె], 1-50 తె-వా, 2-00 వీణ: నిలయ విద్వాంసుడు, 2-10 ఉ-వా, 2-20 కర్ణాటకగాత్ర సంగీతం, 2-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 రూపకము [ఉర్దూ], 7-00 తె-వా, 7-15 గాంధీచర్చ [ఉర్దూ], 7-30 కర్ణాటక సంగీతకచేరి, 9-00ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 లోకాన్నుద్దేశించి వ్రాసిన లేఖ నాటిక, 9-45 ధోందూ శాస్త్రి కుస్తా పూర్ కర్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

42-02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వరె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వరె 1-00 వీణ: నిలయ విద్వాంసుడు, 1-30 హైదరాబాదు ఎ వరె, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ ఎ వరె 2-10 వీణ. నిలయ విద్వాంసుడు, 2-20 హైదరాబాద్ ఎ వరె, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

60.14 మీ [4988 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వరె 6-15 గ్రామస్థుల కార్యక్రమము. గ్రామలక్ష్మి స్త్రీల కార్యక్రమము. రంగుల రాట్నం, వార్తలు, ధరలు, వాతావరణము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషంలేమిటి జానపద గేయము, 7-30 హైదరాబాద్ ఎ వరె, 9-15 లలిత సంగీతం, 9-30 హైదరాబాద్ ఎ వరె, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1మీటర్లు [840కిలోసై]

ఉ॥ 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు, వాద్య సంగీతం, 6-40 భక్తిరంజని, 7.00 తె-వా, 7-15 హైదరాబాద్ వరె, 7-40 గాంధీ చర్చ, 8-00ఆం-వా 8-15హిం-వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 లలిత సంగీతం (రి), 1-30 బృందగానం [ఎ-రి], 1-50 తె-వా, 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు6-05 ప్రాంతీయవార్తలు 6.15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ద్వారం వెంకటస్వామి నాయుడు: వయొలిన్ [మద్రాసు నుండి రిలే], 9-00 ఆం-వా, 9-15 మృదంగంపై లయ విద్వాంసుడు: ఎ. గోపాలం, 9.30 లోకాన్నుద్దేశించి ప్రచానిలేఖ నాటిక [హైదరాబాద్ నుండి రిలే], 9-45 సి-తె. సరోజ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కనకదుర్గమ్మ వంకలు

మెసర్స్ కల్వమూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్, ఫోన్ 4412.

హైదరాబాద్, జులై 15

పల్లా ఒక్కంటకు 40 శేర్లు

రోడ్డువియ్యం	64-0-0 65-0-0
నెంబర్లు కొ॥	65-0-0 66-8-0
నెంబర్లు పా॥	74-0-0 75-0-0
కొత్తసాంబార్లు	70-0-0 78-8-0
నూకలు	88-0-0 46-0-0
వరంగల్ సాం॥ పా॥	75-0-0 78-0-0
కందులుపెద్దవి కొ॥	62-0-0 65-0-0
కందులుచిన్నవి కొ॥	50-0-0 52-0-0
మినుములు	55-0-0 57-0-0
సెనగలు కొ॥	46-0-0 47 8-0
తెల్లజొన్న	64-0-0 69-0-0
పెసళ్ళు కొ॥	56-0-0 66-0-0
తెల్లజొన్నలు	45-0-0 47-8-0
పసుపుజొన్నలు	40-0-0 42-0-0
మిరపకాయలు	280-0-0 265-0-0
పసుపు	80-0-0 88-0-0
పుల్లిగడ్డ కొ॥	15-0-0 19-0-0
చింతపండు కొ॥	180-0-0 150-0-0
నల్లపులవలు	40-0-0
తెల్లనువ్వులు	100-0-0 110-0-0
పెద్ద కందిపప్పు	88-0-0 90-0-0
చిన్న కందిపప్పు	80-0-0 82-0-0
పెసరపప్పు	48-0-0 57-0-0
పెసరపప్పు	80-0-0 90-0-0
మినుపపప్పు	72-0-0 75-0-0
లంకపిండి	67-0-0 69-0-0
ఆముదాలు	66-0-0

12 శేర్ల మణుగు

అల్లం	16-0-0 18-0-0
యెల్లిగడ్డ	8-0-0 10-0-0
పల్కునూనె	18-2-0
అలగడ్డలు	7-0-0 7-8-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన వరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

నాగార్జునసాగర్ డామ్

టెండరు నోటీసు

దిగువ పేర్కొనబడిన పనికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెటీరియల్స్ డివిజన్, నాగార్జునసాగర్ డామ్ వారు, 11-8-59 సాయంత్రం 4-0 గం॥ వరకు వైవారి కార్యాలయము, విజయపురినార్తు, నల్గొండ జిల్లా ఆంధ్రప్రదేశ్‌కు అందునట్లు సిద్ధులచెండర్లు కోరుచున్నారు. ఆరోజు సాయంత్రం 4-05 నిమిషములకు చెండర్లు తెరువబడును.

ఈపనికొఱకు యీ ప్రాజెక్టుయొక్క "ఎ" తరగతి కంట్రాక్టర్లు అందరు లేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పి. డబ్ల్యు. డి. లేక సెంట్రల్ పి.డబ్ల్యు. డి. కంట్రాక్టర్లు మాత్రమే చెండర్లు పంపుటకు అర్హులు. చెండరు పెడ్యూళ్ళు సెట్టుకు రు. 10/- చెల్లించేమొదల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెటీరియల్స్ డివిజన్, విజయపురినార్తు వారినుండి 20-7-59 నుండి 10-8-59 (రెండు రోజులు కలిపి) మధ్యన పనిరోజులలో పొందవచ్చును.

ఫారమ్ ఆఫ్ కంట్రాక్టు పూర్తిచేయవలసిన కాలము పని పేరు.	లమ్‌సమ్. 6 మాసములు: చెల్లించవలసిన ధరావతు పైకం.
ఎడమవైపునగల క్రషింగ్ ప్లాంట్ మరియు బ్లాస్ట్ వాక్స్ బ్యాచింగ్ ప్లాంట్ రెండింటికి గ్రాన్యులైట్ అగ్రిగేట్ సైజు 8", 1½" మరియు ¾" వి తయారుచేయుట మరియు సప్లయిచేయుట.	రు. 1,750/- (ఒకవెయ్యి ఏడువందల ఏబది రూపాయలు) మాత్రమే.

నేడు 6-30 గం॥ గొప్ప విడుదల

ఇంపైన సంగీతముతో ప్రేక్షకుల ఆకర్షించు ఉత్తమ చిత్రము. అవార్డు బహుమతులు పొందిన దేవానంద్ & నళినీజయవంత్ నటించిన చిత్రము.

నవకేతన్ వారి

* కాలాపాని *

తా॥ మధుబాల, కిషోర్ సాహు, నజీర్ హుసేన్, ఆగ.

దర్శకత్వం: రాజ్‌ఖోస్లా. సంగీతం: ఎస్. డి. బర్మన్.

ప్రభాత్ - హైదరాబాద్

శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల

(Trupix)

పసందైన 10 వ సంయుక్త వారము

కుమిలిపోతున్న తండ్రి మనశ్శాంతికై తనకీ తన తండ్రికి యిష్టం లేని వివాహం చేసుకొని, యిటు పుట్టి నింటికి అటు మెట్టి నింటిని పేరు తెచ్చిన ఒక సుగుణవతి గాథ.

నవశక్తి ఫిలిమ్స్ వారి

మాయింటి మహాలక్ష్మి

తా॥ జమున, గుమ్మడి, గిరిజ, రమణారెడ్డి, హారనాథ్.

సాగర్ & చిత్రా

హైదరాబాద్. సికింద్రాబాద్.

మరియు మార్కండేయ - వరంగల్

నవయుగ రిలీజ్.

(Nima)

PARADISE PRODUCTS

SERVE YOU WITH INDIA'S BEST
SUPERIOR IN PERFECTION
AVAILABLE AT ALL LEADING STORES

మెసర్స్: పి. అలిమహమ్మద్ జిన్నా అండ్ కం.

67/68, రతన్‌బజార్, మద్రాసు - 3

18 వ సంయుక్తవారము.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సు వారి

ఇల్లరికం

చెప్పినమాటు తెప్పించు చేటు-

నాగేశ్వరరావు, జమున, గిరిజ, రేలంగి, రమణారెడ్డి, గుమ్మడి, ఆర్. నాగేశ్వరరావు.

దర్శకత్వం: టి. ప్రకాశరావు: ప్రొడ్యూసర్: ఎ. వి. సుబ్బారావు.

కమల్ & రాజేశ్వర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

మరియు రాజరాజేశ్వరి - వరంగల్.

(Trupix) నవయుగ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

"ప్యార్ జగానేవాలా నీంద్ చురానే వాలా" (నంద)
"పట్లా నోట్ కరో" (జానీవాకర్)
"ఇష్క్ కా భూత్ భడా (జానీ & షమ్మి)
మీరు ఇటివరలో చూడని మైపులకరించు పాటలెన్ సృశ్యాలు.

నిషాత్ ఫిలిమ్స్

* జరబచ్‌కే *

తా॥ జానీవాకర్, నంద, సురేష్, టానీవాకర్, షమ్మి & మురాద్.

దీపక్ మహల్ & ప్యారడైజ్

హైదరాబాద్. (పర్‌కండిషన్డు) సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-30, 9-30 గం॥

(NIMA) శ్రీ బాలాజీ పిక్చర్సు విడుదల.

10 వ సంయుక్త వారము

యువతీ యువకులకు సందేశము!
మీరు తప్పకచూచి ఆనందించవలసిన ఉత్తమ చిత్రం.

సుబోధ్ ముఖర్జి వారి

లా
మ్యారేజి

SUBODH MUKERJI PRODUCTIONS
present
DEV ANAND
MALA SINHA

PRONOTI and ABHI
DIRECTED BY SUBODH MUKERJI
MUSIC SHANKER JAIKISHAN

దేవ్ ఆనంద్, మాలాసిన్హా, అభిభట్టాచార్య, ప్రణుతిఘోష్. దర్శకత్వం: సుబోధ్ ముఖర్జీ. సంగీతం: శంకర్ జైకిషన్.

ప్యాలెస్ అజంతా
హైదరాబాద్ షేకింద్రాబాద్
ఆటలు:- 6-30 & 9-30 గం॥
ట్రిఫాక్స్ పిక్చర్స్ విడుదల.
(Trapix)

పథకాల సంఖ్యకన్న

[1 వ పేజీ తరువాయి]

టు చేయడంలో జిల్లా, తాలూకా స్థాయి సంస్థలను ప్రోత్సహించాలనీ, వారికి సాంఘిక విద్యాబోధనకు అవకాశాలు కల్పించాలని కూడా సూచించారు.

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ శాఖలకోసం, స్త్రీల కోసం అమలు జరుపుతున్న గ్రామీణ సంక్షేమ విస్తరణ పథకాలన్నీ జిల్లా స్థాయిలో జరుగుతున్న సమన్వయ కృషికి అనుగుణంగా యుండాలని యీ బృందం వారు సిఫార్సు చేశారు.

ఆదివాసుల సంక్షేమ కార్యక్రమాలలో స్థూలంగా కింది వాటికి ప్రాధాన్యమివ్వాలి ఆర్థికాభివృద్ధి, కమ్యూనికేషను సౌకర్యాలూ, విద్యా సౌకర్యాలూ, ప్రజారోగ్య సంరక్షణ.

అస్పృశ్యతను గురించి వ్రాస్తూ విస్తరణ శాఖలకు ఎప్పటికప్పుడు కఠిన శిక్ష విధించాలనీ, సాంఘిక చైతన్యాన్ని కలిగించడంద్వారానే యీ సమస్యను మరింత కట్టుదిట్టంగా పరిష్కరించవలసి వున్నదనీ కూడా అన్నారు.

మెడ్యూల్డు తరగతులకు యిళ్ళు కట్టుకునేందుకూ, మంచినీటి బావులు తవ్వుకునేందుకూ యితోధికంగా అప్పులూ సబ్సిడీలూ మంజూరుచేయాలన్నారు.

కొండ ప్రదేశాలలో చాలా భాగం యిప్పుడు నగం ప్రాంతాలలో వున్నాయి కాబట్టి, యికపైన గ్రామ ప్రాంతాలలోనే లేదావాటికి సమీపాన్నే యేర్పాటు చేయాలనీ వారు సూచించారు

ప్రభుత్వసహాయం పొందే స్వచ్ఛంద సంస్థలు వని క్రమాభివృద్ధి పెంపొందించేందుకు కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ ఒక సలహా శాఖ నేర్పాటుచేయాలనీ జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిల్లో సమన్వయ సమితులనేర్పాటు చేయాలనీ, నిర్దేశించిన కనీస సేవా ప్రమాణాలుంటేనే స్వచ్ఛంద సంస్థలకు గ్రాంటులివ్వాలనీ కూడా అన్నారు.

ప్రజా సహకార సాధనకంటూ ప్రత్యేకంగా గ్రాంటులుండరాదనీ, అయితే నిర్దిష్ట పథకాలకు ప్రజల సహకారాన్ని సాధించగల స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సహాయం చేయడానికి వీలుండాలని యీ బృందం సిఫార్సు చేశారు. కార్మిక సేవా శిబిరాల పథకాన్ని రద్దు చేయాలని కూడా యీ బృందం సిఫార్సు చేశారు.

పథకాల సంఖ్యను పెంపొందించడంకంటే, అవి అతి సమర్థంగా, ఉన్నత ప్రమాణాలతో అమలు జరిగేటట్లు చూడడం ముఖ్యమని యీ బృందం తమ నివేదికలో ఆది నుంచి ఆఖరువరకూ నొక్కి చెబుతూనే వచ్చారు.

ఇతర పానీయముల సేవించి ఉపయోగములేదు!

దీనినిరుచిచూడండి!
ఒక పర్యాయము సేవించిన
ఎల్లప్పుడు
మీరు అభిమానించెదరు!
విన్ బ్రాస్
మేలురకపు పానీయము

డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్: ధనమల్ హాట్ చంద్
అబిడ్ రోడ్, హైదరాబాద్.
ఫోన్: 4778. గ్రామ్స్: హాట్సన్స్.
A. A.

మీరు వెచ్చించు రూపాయివల్ల
రు. 25,000, రు. 10,000 రు. 5,000.
లేక
మొత్తము రు. 85,000 వేల విలువగల 185 ఇతర బహుమతులలో
యే ఒక్కటైన పొందవచ్చును.
పై బహుమతులలో యే ఒక్కటైన గెలుచుటకు 188 అవకాశములు గలవు
హైదరాబాద్ పాలిటెక్నిక్ రాఫిల్ యొక్క
1 రూపాయి టికెట్‌ను నేడే కొనండి.
టికెట్లు అమ్మువారు మొత్తమునుండి రు. 15,000 బహుమతులు పొందవచ్చును.
మరియు అదనముగా మంచి కమీషన్ ఇచ్చును.
టికెట్లు స్థానిక ఏజంట్లనుండి లేక
ది రాఫిల్ కమిటీ కార్యాలయము
స్టోన్‌హౌస్, సైఫాబాద్, హైదరాబాద్-4 నుండి పొందవచ్చును.
ఏజంట్లు టికెట్ పుస్తకములను కమిటీ కార్యాలయమునుండి లేక
స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ బ్రాంచీలు & ఆంధ్రాబ్యాంక్ లిమిటెడ్ ముఖ్య ప్రదేశములయందు
మరియు కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్, చిత్తూరునుండి పొందవచ్చును.
ముగింపు తేది 27-7-1959
(SAB

నగర వార్తలు

ప్రణాళికా వక్తృత్వపోటీ

నగరంలో ప్రణాళికా ప్రచార సప్తాహోత్సవాల సందర్భంగా 14వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ హాలులో "పంచవర్షప్రణాళికల విజయాలు" అను విషయంపై తెలుగు, హిందుస్తానీ, ఇంగ్లీషు భాషల్లో వక్తృత్వపోటీ నిర్వహించబడింది. వివిధకళాశాలలనుండి 20 మంది పాల్గొన్నారు. ఉత్తమ వక్తలుగా నిర్ణయింపబడిన వారు వీరు: ఎ. శ్రీనివాసాచారి (తెలుగు-వివేకవర్ధనీ పగటి కాలేజి, సయ్యద్ జియాయుద్దీన్ ముఖార్ (హిందుస్థానీ-హైదరాబాదు పాలిటెక్నిక్ కాలేజి), కుమారి పి అన్నపూర్ణ (ఇంగ్లీషు- రాజా బహద్దర్ వెంకట రామారెడ్డి మహిళా కళాశాల).

రాజాబహద్దర్ మహిళా కళాశాలలో

రాజాబహద్దర్ వెంకట్రామారెడ్డి మహిళాకళాశాలలో 19వ తేదీన ప్రిన్సిపాల్ కుమారి జి. పి ఇందిర అధ్యక్షతన ప్రణాళికోత్సవం జరుపబడింది. ఆంధ్రవిశారదా శ్రీ మాడపాటి హనుమంతరావు హాజరయ్యారు. ప్రణాళికాంశాలనుగూర్చి జీవితబాంధవ్, పి. రామశ్రీ వాణి, కుండ్మీర్ భాను, ఐ.వి. కాంతలక్ష్మి, లక్ష్మీకాంతమ్మాజ్ఞం, రమీదాలు ప్రసంగించారు. ఎకనమిక్స్ లెక్చరర్ శ్రీమతి శారద ప్రణాళికా విజయాన్నిగురించి వివరించారు.

కార్పొరేషన్ వర్క్స్ కమిటీ

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ వర్క్స్ కమిటీ శ్రీ చంద్రభాను యాదవ్ అధ్యక్షతన సమావేశమై సిద్దంబర్ బజార్, దూదుబావులి, గన్ ఫౌండ్రీ, అమిస్థాన్‌పూర్, ఖైర్తాబాదు, గుల్బార్గాలలో అభివృద్ధిపనులకై యీదిగువ అంశాలకు దిగువ మొత్తాలుమంజూరుచేసింది: ఎలక్ట్రిక్ ఫిటింగ్‌లు రు. 6541, సి. సి. రోడ్లు రు. 19 50, మురుగుకాల్వలురు7004 పార్కులు రు. 6750, రాణీ బాగ్ పార్క్‌లో హాలునిర్మాణం రు.8000 మెటల్ రోడ్ రు. 1800, ఖైర్తాబాదులో పెవిలియన్ నిర్మాణంరు. 11469.

జీతంతో సెలవు

హైదరాబాద్ గుమాస్తా సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ పి. వాసుదేవ్ కార్యవర్గసభ్యులు శ్రీ బి. సత్యనారాయణ ఒకప్రకటనచేస్తూ 17 జులై శుక్రవారం మొహర్రంసందర్భంగా షాపు చట్టనిబంధనలరీత్యా హైదరాబాదు ఇంటవగరాలలోదుకాణ ఉద్యోగులకు జీతంతో సెలవు అధికారపూర్వకంగా అమలులో ఉన్నది గానిదుకాణయజమానులు పాటించడములేదనీ ఈసారి అలాజరుగకుండ షాప్ ఇన్‌స్పెక్టర్ వారి కార్యాలయ అధికారులు శ్రద్ధవహించాలని అభ్యర్థించారు.

నేరాలు శిక్షలు

బి-డి-ఓ ఇంట చోరీ

మాచెర్లవర్ధగల జిల్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ ఇంట జులై 6వ తేదీ రాత్రి దొంగలుపడి బంగారు నగలు, వస్త్రాలు దొంగిలించారు. వీటి విలువ 4 వేలు. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

రైల్వేఆస్తి దొంగిలించే వారిపై కాల్పులు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఒకముఠావారు రైల్వేఆస్తి దొంగిలించడానికి పూనుకోగా 13వ తేదీఉదయం రైల్వే రక్షక దళం సెంట్రీ మహ్మద్ సర్వార్ అనునాతడు గాలిలోకిమరి పేల్చగా ఒక దొంగకు అది ప్రమాదకరాలుతగిలి చెయ్యిగాయపడింది. వీరు బొగ్గు దొంగిలిస్తుండగా నిరోధింపబడ్డారు. దొంగలు సెంట్రీమీద బొగ్గు రాళ్ళురువ్వి పారిపోదలిచారు. గాయపడిన వ్యక్తి జోసెఫ్ మినహా మిగిలిన వారంతా పరారీ అయ్యారు.

పుస్తకసమీక్షపోటీ

సికింద్రాబాద్, జులై 15

ప్రజాసామాన్యంలో పుస్తకాలు చదివే అలవాటును ఇతోధికంగా పెంపొందింపజేయడానికై సికింద్రాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు వారు ఒక సరికొత్త పథకం తయారుచేశారు. దేశంలోపుస్తకాభిమానులకు ఇలాంటిపానికి కలిసే సమూహ విజ్ఞానానికి విజ్ఞానమూ కల్పించడంతో పాటు అదృష్టవంతులైన 28 మందికి రూ 5 మొదలు రూ. 100 వరకు, మొత్తంమీద రూ 800ల బహుమతులు కూడ ఇస్తామంటూ వారు ఈ దినమే పుస్తక సమీక్ష పోటీ ఒకటి ప్రకటించారు. బహుమతి గడించిన పుస్తక సమీక్షలను ఆంధ్ర వారపత్రిక గ్రంథసమీక్ష పుటలో ప్రకటిస్తారట.

ఈ పోటీ గడువు ఆగస్టు 14 వ తేదీతో ముగుస్తుంది- ఈపోటీలో పాల్గొనదలచిన వారు దక్షిణభాషా పుస్తక సంస్థవారి సహకారంతో ఇంత వరకూ ప్రకటింపబడిన 80 పుస్తకాలలో దేనినైనా ఒకదానిని గురించి సమీక్షవ్రాసి పంపాలి. అనుకూలమైనవైనా సరే, ప్రతికూలమైనవైనాసరే అవి తెలుగుభాషలో క్లుప్తంగా, నిష్పాక్షికంగాఉండాలి. వీటిని ఆంధ్ర వారపత్రిక సంపాదక వర్గంవారు పరిశీలిస్తారు. వారినిర్ణయమే తుదినిర్ణయం.

ఈ పోటీలో పాల్గొనదలచినవారు, ఇంకా ఏవైనా వివరాలు కావలిస్తే, ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు వారికి వ్రాసి తెలుసుకోవచ్చు

పారిశ్రామిక వివాదం

సికింద్రాబాదు వస్త్రముల వర్తకుడు శ్రీ నాగెల్లి దుర్గయ్య ప్రభృతులకూ, శ్రీలక్ష్మయ్యకు మధ్య అతడు ఉద్యోగంనుంచి తొలగింపబడిన విషయంలో ఏర్పడినవివాదం పరిష్కారం నిమిత్తం హైదరాబాదు పారిశ్రామిక న్యాయస్థానానికి నివేదింపబడినది.

సమితికి అల్జీరియా సమస్య నివేదన

ఆఫ్రేషియా రాజ్యాల ప్రతిపాదనపై ఫ్రాన్స్ ఆక్షేపణ

న్యూయార్క్, జులై 15

ఐక్యరాజ్య సమితి అధ్యక్షుడు డా॥ టి ఎఫ్. నియాంగ్ [చైనా]కు ఆఫ్రేషియా దేశాలు మొత్తం 21 దేశాలుకలిసి అల్జీరియా సమస్య చాల ప్రమాదస్థితికి దారితీయగలదు కనుక ఐక్యరాజ్య సమితి అల్జీరియా సమస్యను చర్చించాలని జులై 10వ తేదీన ఒక లేఖ అందజేశాయి. దానిమీద సమితిలోని ఫ్రెంచి డిప్యూటీ ప్రతినిధి ఎం. పీరీడి వాసెల్స్ కార్యదర్శి ప్రధానికి అధ్యక్షునికీ కూడా లేఖ వ్రాస్తూ ఫ్రెంచి జాతీయ సార్వభౌమాధికారం క్రిందికి వచ్చే అల్జీరియా సమస్యను సమితి చర్చించరాదని తెలిపాడు.

అల్జీరియా సమస్యను చర్చించడానికి 1956 జూన్ 26న భద్రతా సంఘం కూడా నిరాకరించిన అంశాన్ని అతడు పేర్కొని ఐక్యరాజ్య సమితి ఛార్టరు 2వ నిబంధన 7వపేరా ప్రకారం సమితి యీ అంశాన్ని చేపట్టరాదని వాసెల్ అన్నాడు.

వెండిబంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం
ఎద్దంబర్ బజార్, ఫోన్ నెం 4890

హైదరాబాదు,	జులై 15
బంగారం	117-50
ఆభరణ ఛిపులు	118-0
సవరను	79-0
వెండి 100 తు.	194-0
సిల్లర తు18	1-15 6

నూనెగింజల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశు ముందంజ

ఆముదాల విషయంలో ప్రథమస్థానం, వేరుసెనగలో ద్వితీయస్థానం

హైదరాబాద్, జులై 15

భారత ప్రభుత్వ ఫార్వర్డు మార్కెట్స్ కమీషన్ అధ్యక్షుడు శ్రీ జె. ఎన్. సేన్‌గుప్త నేడిక్కడ హైదరాబాద్ మానేజు, విత్తనాల ఎక్స్ఛేంజి యాజమాన్యంలో వేరుసెనగనూనె హెడ్డి కంట్రాక్టులకు ప్రారంభోత్సవంచేస్తూ దేశంలో ఎక్కువ నూనెగింజల్ని ఉత్పత్తిచేస్తున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ప్రముఖమైనదనీ, ఆముదం విషయంలో ప్రథమస్థానం, వేరుసెనగ విషయంలో ద్వితీయ స్థానం సంపాదించినదనీ అన్నారు.

భారతప్రభుత్వం ఫార్వర్డు మార్కెట్సు కమీషన్ సిఫార్సుపై హైదరాబాదు ఆయిల్స్‌మరియు సీడ్స్ ఎక్స్ఛేంజి గుర్తించినదన్నారు.

ఎక్స్ఛేంజి ఉపాధ్యక్షుడు శ్రీ కపాడియా అంతకుముందు ఎక్స్ఛేంజి కార్యకలాపాల్ని సమీక్షించారు.

సనత్‌నగర్‌లోని పారిశ్రామిక ఎస్టేట్

లఘుపరిశ్రమలమంత్రి శ్రీ భగవంతరావు సందర్శన

హైదరాబాద్, జూలై 15

దేవాదాయ, లఘుపరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు నేడు సనత్‌నగర్‌లోని పారిశ్రామిక ఎస్టేట్‌ను సందర్శించి అందలి పారిశ్రామిక చేతల సమావేశానికి హాజరైనారు.

కొందరు పారిశ్రామికవేత్తలు తమ వెదుర్కొంటున్న కొన్నియిబ్బందుల్ని చెప్పారు- ఆవిషయమై తగుచర్య గైకొంటానని మంత్రి హామీఇచ్చారు.

ప్రథమదశలో పారిశ్రామిక ఎస్టేటులో 17 ఫ్యాక్టరీభవనాలు యిప్పటికే పూర్తయి ఉత్పత్తిని సాగిస్తున్నవి. మూడు డిపార్టుమెంటల్ యూనిట్లతో సహా మరో 18 ఫ్యాక్టరీ భవనాల నిర్మాణం పూర్తికావస్తున్నది- ఇవి కౌలుదార్లుగా ఉండే పారిశ్రామిక వేత్తలకు యిప్పటికే కేటాయించబడినవి. విశాఖపట్నం, విజయవాడ, సామర్లకోట, వరంగల్, నందిగామలలో కూడ మరోఐదు పారిశ్రామికఎస్టేటులున్నవి- అక్కడ నిర్మాణపని జరుగుతున్నది- వీటిలో ఫ్యాక్టరీ భవనాలు నిర్మాణంలోఉన్నవి.

నాగార్జున ఆయుర్వేద సహకార సంఘం

హైదరాబాద్, జులై 15

నాగార్జున సహకార సంఘం అనే క్రొత్త సహకారసంఘం ఒకటి ఆయుర్వేద ఔషధాల ఉత్పత్తి ఆయుర్వేదంలో పరిశోధనలసాగి చుట్టపై ఏర్పరచబడినది దీనికి తొలి అధ్యక్షులుగా పండిత వేదాం వేంకట తిరుమల రామానుజస్వామిగారుఎన్నికయారు- దీని కార్యాలయం లింగంపల్లిలోని ఆయుర్వేద కళామందిరంలో ఏర్పరచబడినది

స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ

పార్టీ ప్రమేయంలేని విధంగా పాల్గొనడానికి సంఘం

హైదరాబాద్, జులై 15

పార్టీ ప్రమేయంలేని విధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీచేసే నిమిత్తం శ్రీ వందేమాతరం రామచంద్రరావు, [ఎం. ఎల్. ఏ.] అధ్యక్షతలో నగరంలో సాధ సంఘం ఏర్పడింది.

జులై 12 వ తేదీన ఉభయనగరాల ప్రముఖులు థియోసాఫికల్ హాలులో సమావేశమై యీ నిర్ణయాల్ని గైకొన్నారు.

సమ్మెను విచ్ఛిన్నంచేయడానికి యూరోపియన్‌ల దిగుమతి

చర్య తీసుకొనవలసినదిగా ప్రధాని నెహ్రూకు టెలిగ్రామ్

కొత్తఢిల్లీ, జులై 15

నేషనల్ అండ్ గ్రిండ్‌లేస్ బ్యాంకు తన భారతీయ శాఖలలోని ఉద్యోగులు చేస్తున్న శాంతియుతమైన సమ్మెను విచ్ఛిన్నం చేయుటకు 38 మంది యూరోపియన్‌ల దిగుమతి చేసుకొన్నందుకు తగుచర్య తీసుకొనవలసినదిగా అఖిల భారత బ్యాంకు ఉద్యోగులసంఘం ప్రధాని నెహ్రూను ఒక టెలిగ్రాం ద్వారా కోరినది.

హిందీ విశారద, భూషణ్ పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, జులై 15

హైదరాబాద్ హిందీ ప్రచారసభ గత మే నెలలో నిర్వహించిన హిందీ విశారద, భూషణ్ పరీక్షలలో క్రింది నంబర్లుగల వారు కృతార్థులైనారు.

హిందీ విశారద

ప్రథమ శ్రేణి: 210

ద్వితీయ శ్రేణి: 2 13 21 68 78 111 114 116 118 119 120 124 128 141 143 147 153 163 164 165 175 177 184 185 186 187 191 209 211 212 267 270

తృతీయ శ్రేణి: 1 3 4 6 8 10 12 15 20 22 23 24 27 28 30 31 32 33 34 35 36 37 38 40 41 43 44 49 50 51 52 53 55 57 60 61 63 65 67 69 76 77 81 83 84 97 100 101 102 110 113 126 129 130 131 133 134 135 136 139 145 146 149 150 151 154 162 167 169 173 174 176 182 188 189 190 192 193 195 197 207 214 221 222 223 225 226 227 230 232 235 237 240 241 247 248 254 255 258 260 261 268 269 271 272 274 276 277 278 279 281 282 283 284 292 293 303 308 309 312.

హిందీ భూషణ్

ద్వితీయ శ్రేణి 8 14 16 25 27 40 46 68 88 [125] [126] [134] [135] 141 142 183 185 213 214 215 217 219 237 252 256 270 300.

తృతీయ శ్రేణి 4 6 9 13 15 21 23 24 26 29 30 31 32 33 34 35 36 37 38 43 47 49 52 54 58 59 62 63 69 70 [75] [76] [78] [81] [82] 96 98 99 100 101 121 124 [127] [128] [129] [130] [132] [133] 151 155 156 157 158159 165 166 169 171 174 18 [188[[191] [201] 218 222 223 224 226 229 230 231 233 234 235 236 242 243 245 247 248 249 [251] 253 [254] 257 258 261 264 271 272 273 279 287 288 289 290 295 296 297.

301 302 303 304 305 306 307 308 309 310 311 312 313 315 316 317 318 319 320 321 322 325 326 329 330 331 332 334 335 336 337 339 340 341 342

కేరళ సమస్యా పరిష్కారానికి ఎన్నికలు

నిష్పాక్షికంగా చేయబడిన ప్రతిపాదనయేనని ఢేబర్

గాంధీగ్రామ్, జులై 15

కేరళలో ప్రస్తుత పరిస్థితికి పరిష్కార మార్గం జనరల్ ఎన్నికల జరుపడమేనని కాంగ్రెసు మాజీ అధ్యక్షులు యు- ఎన్. ఢేబర్ తెలిపారు. కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు చేసిన ఈ సూచనను బలపరుస్తూ వివక్షుణాదృక్పథంతో కాక నిర్మాణాత్మకంగా ఆలోచించి ఇచ్చిన సలహా ఇది అని ప్రజలలో ప్రజలిన అనుమానాలు సందేహాలు విద్వేషాన్ని తుడిచివేయుటకు ఎన్నికల జరిపించడం వినా మార్గాంతరం లేదని పేర్కొన్నారు.

పదిపశువైద్యశాలలు

స్థాపనకు రాష్ట్రప్రభుత్వ ఆమోదం

హైదరాబాద్, జులై 15

ఈ క్రింది ప్రదేశాలలో చిన్నరకం పశువైద్య శాలలను తెరవటానికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది:

1. వీరవల్లి కృష్ణాజిల్లా, 2. నందమూరు, కృష్ణాజిల్లా, 3. తోట్లవల్లూరు కృష్ణాజిల్లా, 4. తటిపర్తి, నెల్లూరు జిల్లా, 5 మల్లం, నెల్లూరుజిల్లా, 6. కుప్పం, చిత్తూరుజిల్లా, 7. ఉంగటూరు పశ్చిమగోదావరిజిల్లా, 8 కేళవరం, తూర్పుగోదావరిజిల్లా, 9. అనపర్తి, తూర్పుగోదావరిజిల్లా, 10. గ్యారంపల్లి, చిత్తూరుజిల్లా (గ్యారంపల్లిలో పనిచేస్తున్న సంచార బిల్లెటు మరొక చోటికి తరలింపబడుతుంది.

స్థానికవార్తలు

భారతప్రభుత్వ ఫిల్మ్ శాఖ వారు తయారు చేసిన వ్యవసాయ చిత్రాలు జులై 17వ తేదీ ఉదయం 10 గంటలకు స్కాలస్ టాకీస్‌లో ప్రదర్శించబడును. వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

కార్మికులకు విజ్ఞప్తి

హైదరాబాదు, జులై 15

కేరళ సమస్యపై కమ్యూనిస్టుపార్టి ఎ. పి. టి. యు. సి. ల ప్రచారానికి లోను కారాదని ఐ.ఎన్.టి.యు.సి హైదరాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఏ. రషీద్ కార్మికులకు విజ్ఞప్తిచేశారు.

మెదకులో ప్రభుత్వ బాలికోన్నతపాఠశాల టెండర్లు
తేది 20 7-1959 న స్వీకరించుటకు ప్రకటన చేసియుంటిమి. ప్రస్తుతము అపబడినది.
సం॥
మహమ్మద్ ఉస్మాన్
సూపరింటెండింగ్ ఇంజనీరు.
పి. డబ్ల్యు. డి.

ఎక్కువ చెల్లించవద్దు!
సుగర్ ధర
హోల్‌సేల్ రు. 116-70 బస్తా.
చిల్లర రు. 1-07 శేరు.
ప్రజలను మరియు అభిమానులను ఎక్కువ ధర చెల్లించవద్దని కోరుచున్నాము.
ది హైదరాబాద్ సుగర్ మర్చంట్స్ సిండికేట్
బేగంబజార్, హైదరాబాద్.
[A. A] ఫోన్ నెంబర్లు: 4628, 5390, 4393.

ఆంధ్ర ప్రదేశ్ పోలీసు శాఖ
టెంటరు ప్రకటన
ఆంధ్ర ప్రదేశ్ పోలీసు శాఖకు చెందినవారికొరకు 28,000 ఖాకీ సెల్లూలార్ పర్దులు, 28,000 ఖాకీ డ్రిల్ పర్దులు, 10,000 గ్రేట్ కోటులను కుట్టటానికి సీలువేసిన టెండర్లను 1959 ఆగస్టు 5వ తేదీ బుధవారము సా॥ 5 గంటలవరకు దిగువ సంతకం చేసినవారు స్వీకరిస్తారు.
2 సమగ్ర స్పెసిఫికేషనులూ, ఇతర వివరాలను యీ కార్యాలయంనుంచి కార్యాలయం పనిచేయు యేదైనారోజున ఉదయం 10నుంచి సా॥ 5 గంటలవరకు స్వయంగా వచ్చిగానీ లేక అవసరమైన తపాలా బిళ్ళలు అంటించిన స్వంత చిరునామా వ్రాసిన కవరు పంపిగాని పొందవచ్చు.
సం॥ జె. ఎస్. సల్దన్హా ఐ. పి. ఎస్.
అసిస్టెంట్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్.
పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్
కార్యాలయం,
ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాద్.
తేది. 11-7-59
సం॥
పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ తరఫున.

పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంట్, ఆంధ్ర ప్రదేశ్
టెండరు నోటీసు నెం॥ 4/59-60

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను శ్రీ నాగార్జునసాగర్ కుడికాలువ సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే వారి ఆఫీసుకందు (హిల్ కాలనీ-విజయపురి నార్తు) యీ దిగువ తెలిపినరీతిగా "సీలువేసిన టెండర్లు" తీసుకొనబడును.

క్రమ సంఖ్య	పని	అర్నెస్టు మనీ డిపాజిట్	సెక్యూరిటీ డిపాజిట్	టెండరు ఫారము ఖరీదు (పే అండ్ అకౌంట్సు ఆఫీసు)	టెండరు ఫారము లభ్యమగు తేదీ	టెండర్లు తీసుటకు ఆఖరు తేదీ	పూర్తి సమయం
	నాగార్జునసాగర్ కుడి కాలువ తర్వాత.						
1.	మై 10/0నుండి10/2	రు 4250	రు. 4250	రు. 8.16	31-7-59 నుండి	10-8-59 సా॥ 4 గం॥ వరకు	6 నెలలు
2.	మై 47/4 నుండి 49/0	రు 5000	రు. 5000	,,	,,	,,	12 నెలలు
3.	మై 49/0 నుండి 49/2	రు. 5000	రు. 5000	,,	,,	,,	12 నెలలు
4.	మై 49/2 నుండి 49/5	రు. 12,000	రు 12,000	,,	,,	,,	15 నెలలు
5.	నాగార్జునసాగర్ కుడి కాలువకు మై 7-5 వ 267 అ॥ వద్ద తాళ్ళపల్లి వాగుకు అడ్డంగా ఆక్విడక్టు కట్టుట.	రు. 98,750	రు. 98,150	రు. 32,64	4-8-59నుండి	4-9-59 సా॥ 4 గం॥ వరకు.	24 నెలలు

2. టెండరు ఫారములకుగాను దరఖాస్తులు ది. 29-7-59 లోగా శ్రీ సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసుకు పంపవలెను.
3. కంట్రాక్టు ఫారము——లంప్‌సమ్.
4. టెండరు ఫారముల ఖరీదు శ్రీ పే అండ్ అకౌంట్సు ఆఫీసరు నాగార్జున సాగర్ ప్రాజక్టు-మాచెర్ల వారిపేర - స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోగాని, స్టేటుబ్యాంకు ఆఫ్ హైదరాబాదు బ్రాంచీలలోగాని చెల్లించి అందుకుగాను పొందిన డిమాండు డ్రాఫ్టును టెండరు ఫారములకుగాను పెట్టు దరఖాస్తులతో జతపరచవలయును.

హిల్ కాలనీ
విజయపురినార్తు
ది. 8-7-59

సం॥ ఎం. ఎ. రహమాన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ కుడికాలువ సర్కిలు.

Edited Printed and published by N Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A P.